ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

మంగళవారం 10, అక్టోబర్ 2023 16 పేజీలు

# భద్రాచలంలో పర్యటించిన మంత్రి పువ్వాడ

-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం



16వ పేజీలో...



2 లో..

# సమరానికి.. సన్నద్ధం

## మోగిన ఎన్నికల నగారా

ఎన్నికలకు ముహూర్తం ఖరారైది. మరో 50 రోజులలో నేతల భవితవ్యం తేలబోతోంది. ఎన్నికల తేదీలను ఖరారు చేస్తూ ఎన్నికల సంఘం షెడ్యూల్ ఖరారు చేయడంతో సమరానికి ప్రధాన పార్టీలు సన్నద్ధమవుతున్నాయి. ఇప్పటికే బీఆర్ఎస్ అభ్యర్థులు ప్రచారంలో ఉండగా కాంగ్రెస్ పార్టీ మాత్రం అభ్యర్థుల ఎంపికలో ఇంకా కుస్తీలు పడుతూనే ఉంది. చివరి నిమిషంలో కమ్యూనిస్టులకు చెరో సీటు త్యాగం చేయాల్సి రావడంతో ఎవరి టిక్కెట్ గల్లంతవుతుందోనన్న ఆందోళన ఆ పార్టీలో నెలకొంది. నేడో రేపో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా ప్రకటన రానున్న నేపథ్యంలో ఎన్నికల వేడి మరింత పెరగనుంది. ప్రభాతవార్త ఖమ్మం/కొత్తగూడెం

నెలన్నరలో తేలనున్న నేతల భవితవ్యం

కాంగ్రెస్‌లో కొలిక్కి రాని సీట్ల సర్దుబాటు

కొత్తగూడెం, భద్రాచలం సీట్లపై సాగుతున్న చర్చలు



2లో...

# ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయరాదు : జిల్లా కలెక్టర్ విపి గౌతమ్



ఖమ్మం,అక్టోబర్ 9, ప్రభాతవార్త ః

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా అదికారులతో ఎన్నికల షెడ్యూల్ విడుదల పై సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళిపై కలెక్టర్ అవగాహన కల్పించారు.



2లో...

# అమల్లోకి ఎన్నికల కోడ్

విస్తృతంగా వాహనాల తనిఖీలు

తొలిరోజే పట్టుబడ్డ రూ.27.20లక్షలు

రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో తొలిరోజే మొత్తం రూ.27.20లక్షలు పట్టుపడ్డాయి. మధిర మండలం ఆత్కూర్ చెక్‌పోస్ట్ వద్ద 17.20లక్షలు, వైరా రింగ్‌రోడ్డు సెంటర్ వద్ద రూ.5లక్షలు, తల్లాడలో మరో రూ.5లక్షలు పట్టుబడినట్లు పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ.. రూ.50వేల కంటే అదనంగా తీసుకెళ్లే నగదుకు సంబంధిత పత్రాలు ఉండాలని తెలిపారు. ఎటువంటి ఆధారాలు లేకుండా ఉంటే అటువంటి నగదును సీజ్ చేస్తామని స్పష్టం చేశారు.



9వ పేజీలో...

# దరఖాస్తులను, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం

-ఏపీవో డేవిడ్‌రాజ్

# డామిట్.. కథ అడ్డం తిరిగింది




2వ పేజీలో...

అస్మదీయులకు మేలు యత్నం బెడిసికొట్టింది

అగ్రజుని రాయబారం ఫలించలేదు

ఈ శాఖ పనితీరు అస్తవ్యస్తం

అధికార బిఆర్ఎస్‌కి తలనొప్పులు తెస్తున్న ఏజన్సీ

## ఐటిడిఎ టెండర్ పిడుగులు కురిపించింది

### లాలూచీ పధకం వికటించిందా ?

అశ్వారావుపేట మండలంలో మొత్తం 5 గ్రామాల కనక్టివిటీ కోసం బిటి రహదారుల నిర్మాణానికి మంజూరు వచ్చింది. ఐటిడిఎ నుంచి వీటిని గ్రాంటు చేశారు. కాగా ఇవన్నీ టెండర్ పనులు కావడంచేత.,"సహజ సిద్ధ రాజకీయ అవసరాలకోసం" వీటిని అనుభవించేందుకు పెట్టిపుట్టిన కొందరి "తలరాతలు" ముందుగానే రాసేయబడ్డాయి. ఈలాంటి నకిలీ బ్రహ్మ రాతలు ఉండరాదనే "టెండర్ విధానాన్ని" అనుసరిస్తారు. కానీ ఆ పప్పులేవీ ఉడకట్లేదు. ముందుగానే కొందరు ఔత్సాహిక పెట్టుబడిదారులు ఎవరికి ఇవ్వాల్సిన తాంభూలం వారికిచ్చేసి.,టెండర్ ప్రక్రియను గోల్‌మాల్ చేసేసి.,

అశ్వారావుపేట-ప్రభాతవార్త

అశ్వారావుపేట ఐటిడిఎ సబ్‌డివిజన్ చాలాకాలంగా వివాదాలకు ఆలవాలమైన విషయం తెలిసిందే. ప్రజాహిత పనుల్లో నాణ్యతను గాలికొదిలేయడం., నాసిరకమని గిరిజనులు మొత్తుకుంటున్నా పార్ట్ బిల్లులు ఇచ్చిపారేయడం.,ఇలా సాగుతున్నది శాఖ పనితీరు. ఇదిలా ఉండగా ఎన్నికల షెడ్యూల్ విడుదలైన మొదటిరోజే., ఈవిభాగంలో ఓపెనైన టెండర్లు చూసి అధికార పార్టీ స్థాణువైపోయింది. కంటిచూపే గానీ నోటమాట లేని చందంగా మొద్దుబారి పోయింది. టెండరేమిటి ? ఇది ఇంత పని చేయడమేమిటి ? అనేకదా సందేహం. నిజమే ఇందులో చాలా తిరకాసున్నది. ఏం జరిగిందో చెప్పుకుందాం.

# సమరానికి సన్నద్ధం

తెలంగాణ ఎన్నికలకు నగారా మోగింది. నవంబర్ 30వ తేదిన ఎన్నికలు జరుగుతాయని ఎలక్షన్ కమిషన్ ప్రకటించడంతో రాజకీయ పార్టీల నేతలు పరుగులు మొదలుపెట్టారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో అధికార యంత్రాంగం పనితీరు పూర్తిగా ఎన్నికల అధికార చేతుల్లోకి వెళ్లిపోయింది. ఎన్నికల నోటిఫికేషన్ కోసం రాజకీయ నేతలతో పాటు ప్రజలకు కూడా ఎంతగానో ఆసక్తిగా ఎదురుచూడటం వంటి పరిణామాల మధ్య గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు ఎన్నికల పండుగ వాతావరణం కనిపించనుంది. నామినేషన్ల పర్వం, నామినేషన్ల ఉపసంహరణ, నామినేషన్ల పరిశీలన ప్రక్రియను ఎన్నికల యంత్రాంగం నిర్వహించనుంది. ఇప్పటికే అధికార యంత్రం ఎన్నికల నిర్వహణకు సంబంధించి పూర్తి సన్నద్ధం కావడంతో మరో 50 రోజుల్లో రాజకీయ నేతలు వారి భవిష్యత్తును తేల్చుకోనున్నారు. అందరికంటే ముందుగానే భారత రాష్ట్ర సమితి అభ్యర్థులను ప్రకటించి ప్రచారంలో దూసుకు పోతుంది. ఆ పార్టీలో అంతర్గత వర్గ పోరు, అసమ్మతి ఉన్నప్పటికీ ప్రచారంలో మాత్రం దూకుడు తగ్గించలేదు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినప్పటికీ కాంగ్రెస్ , బిజెపి ఆయా పార్టీల అభ్యర్థులను ఎంపికచేతలో తల మునకలవుతున్నారు. వర్గ పోరుకు పెట్టింది పేరుగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆయా వర్గాల నాయకులకి టికెట్ ఇవ్వాలని అధిష్టానం దగ్గర పెట్టుకున్న పంచాయతీ నేటి వరకు కూడా ఓ కొలిక్కి రాలేదు.

అదలా ఉండగా సీపీఎం, సీపీఐతో కాంగ్రెస్ దోస్తీకి సిద్దమైనట్లు సమాచారం. ఈ మేరకు సోమవారం జరి గిన చర్చలు సఫలమైనట్లు ప్రచారం జరుగుతుంది. చెరో రెండు స్థానాలను ఇచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అంగీ కరిం చగా, ఇందుకు కమ్యూనిస్టులు సానుకూలంగా స్పందిం చడంతో వీరి దోస్తీ బలపడినట్లైంది. గత కొద్ది నెలల క్రితం మునుగోడు ఎన్నికల్లో అధికార పార్టీతో దోస్తీ కట్టిన సీపీఎం, సీపీఐ అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కలిసి పనిచేస్తాయని ఆయా పార్టీల నేతలు తెలిపారు. కానీ సీఎం కేసీఆర్ కమ్యూనిస్టులతో దోస్తీకి కటీఫ్ చెప్ప డం తో చేసేది లేక కమ్యూనిస్టులు కాంగ్రెస్ దోస్తీకి సిగ్న ల్ ఇచ్చాయి. ఇందుకు కాంగ్రెస్‌సైతం పచ్చజెండా ఊపింది.

దీంతో కొద్ది రోజుల పాటు చర్చలు జర్గగా సీపీఐ 5 స్థానాలను ఇవ్వాలని, సీపీఐ 4 ఎమ్మెల్యే స్థానాలు, ఒక ఎమ్మెల్సీ ఇవ్వాలని డిమాండ్ పెట్టాయి. దీంతో చర్చలు జరుగుతున్న తరుణంలో చెరో రెండు స్థానాలను కేటాయిస్తామని కాంగ్రెస్ తేల్చిచెప్పగా, కమ్యూనిస్టులు కొంత మొండికేయడంతో కాంగ్రెస్ వదులుకునేందుకు సిద్ధమైంది. ఈ క్రమంలో సీపీఎం, సీపీఐ రాష్ట్ర నాయకత్వం మరోసారి అత్యవసరంగా సమావేశం నిర్వహించుకుని కాంగ్రెస్ ప్రతిపాదనలకు ఓకే చెప్పింది.

అయితే నియోజకవర్గాల కేటాయింపు విషయంలో మరోసారి గందరగోళం ఏర్పడింది. సీపీఎం పాలేరు, భద్రాచలం, మిర్యాలగూడెం స్థానాల్లో ఏవైనా రెండు కేటాయించాలని కోరగా, సీపీఐ కొత్తగూడెం, మునుగోడు, వైరా స్థానాల్లో రెండు కేటాయించాలని కాంగ్రెస్ ముందు ప్రతిపాదనలు పెట్టారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కచ్చితంగా ఒక స్థానం ఉండాలని కోరారు. దీంతో కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘంగా చర్చలు నిర్వహించి చివరికి సీపీఎంకు భద్రాచలంతో పాటు మిర్యాలగూడెం, సీపీఐకి కొత్తగూడెంతో పాటు మునుగోడు సీటును కేటాయించేందుకు అంగీకరించినట్లు సమాచారం.

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో భద్రాచలం, పాలేరులో ఏదో ఒక స్థానాన్ని కేటాయించాలని సీపీఎం పట్టుబట్టగా చివరికి భద్రాచలంను వదిలేసేందుకు సిద్ధమైన కాంగ్రెస్ పార్టీకి మరో తలనొప్పి వచ్చిపడింది. భద్రాచలం నియోజకవర్గానికి పొదెం వీరయ్య ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. అధికార పార్టీ నుంచి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ ఆయన పార్టీ మారలేదు. అంతే కాకుండా భద్రాచలంలో పార్టీని బతికించుకుంటూ వస్తున్నారు. అలాంటి భద్రాచలం స్థానాన్ని సీపీఎంకే కేటాయించినట్లు వస్తున్న ప్రచారాన్ని భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు.

## ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

ఖమ్మం,అక్టోబర్ 9, ప్రభాతవార్త :

ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచ తప్పకుండా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ఎన్నికల షెడ్యూల్ విడుదల పై సమావేశం నిర్వహించి, ఎన్నికల ప్రవర్తన నియమావళిపై కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ శాసన సభ సాధారణ ఎన్నికలకు, ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిందని, తక్షణమే మోడల్ కండక్ట్ ఆఫ్ కోడ్ (ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తుందని తెలిపారు. ఈ షెడ్యూల్ విడుదల తర్వాత 72గంటలు అతి ముఖ్యమని ఆయన అన్నారు. ప్రభుత్వ ఆస్తులపై వాల్ రైటింగ్, పోస్టర్లు, హోర్డింగులు, బ్యానర్లు తదితరాలన్ని 24గంటల లోపు అన్ని పబ్లిక్ స్థలాల్లో ఉన్న వాటిని 48గంటల్లో ప్రైవేట్‌లో ఉన్న వాటిని 72గంటలలోపు తొలగిం చాలని ఆయన తెలిపారు. వెబ్‌సైట్‌లో రాజకీయ నాయకుల ఫోటోలు తొలగించాలన్నారు. ప్రభుత్వ వాహనాలు, రాజకీయ అవసరాలకు వాడరాదన్నారు. ప్రభుత్వ అతిథి గృహాలు, హెలీప్యాడ్, ప్రభుత్వ మైదానాలు ఫస్ట్ కమ్ ఫస్ట్‌కి కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయరాదని, ప్రగతిలో ఉన్న పనులు మాత్రమే చేపట్టాలని ఆయన తెలిపారు. ప్రగతిలో ఉన్న ఇంకనూ ప్రారంభించని కొత్త పనుల జాబితా సమర్పించాల న్నారు. కొత్త నులు చేపట్టుట, ప్రకటించటం చేయరాదని ఆయన తెలిపారు. సీ విజిల్ పర్యవేక్షణ చేయాలని, టోల్ ఫ్రీ నెంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. విద్యా సంస్థలు, విద్యార్థులు, యువతకు సి విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. ఎన్నికల విధులు అత్యంత కీలకమని, ఏ దశలోనూ అలసత్వం వద్దని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, ఎస్డీసీ, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్కూర్ చెక్‌పోస్ట్ వద్ద రూ.17.20లక్షలు స్వాధీనం

### -సర్కిల్ పరిధిలో ముమ్మరమైన తనిఖీలు
### -రూ.50వేల కంటే అదనంగా నగదుకు ధృవీకరణ తప్పనిసరి
### -మధిర సిఐ జె.వసంత్‌కుమార్ వెల్లడి



మధిర,అక్టోబర్09(ప్రభాతవార్త

ఎన్నికల నగారా నేపథ్యంలో కోడ్ అమలులోకి రావడంతో పోలీస్‌శాఖ తనిఖీలను ముమ్మరం చేసింది. మధిర మండలం ఆత్కూర్ రింగ్‌రోడ్ వద్ద ఏర్పాటుచేసిన తనిఖీలలో బాగంగా కోడ్ అమలులోకి వచ్చిన తొలిరోజైన సోమవారం రూ.17.20లక్షలను తనిఖీలో పాల్గొన్న రూరల్ ఎస్‌ఐ ఉషుటల్‌రఫీ స్వాధీనం చేసుకున్నారు. ఆంధ్రాప్రాంతం నుండి మధిర మీదుగా వెళ్తున్న కారు నుండి రూ.12.60లక్షలు,మరోకారులో రూ.4.60లక్షలను స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ముందస్తు చర్యల్లో బాగంగా ఆంధ్రాసరిహద్దుగా గల మధిర సర్కిల్ ప్రాంతంలో ఆత్కూరు,రాయపట్నం బ్రిడ్జి వద్ద, బోనకల్ శివారు వత్స్‌వాయి రోడ్ వద్ద, ఎర్రుపాలెం మండల కేంద్రంలో రేమిడిచర్ల క్రాస్‌రోడ్ ప్రాంతంలో, రాజుపాలెం గ్రామం వద్ద అంతరాష్ట్రసరిహద్దు చెక్‌పోస్టులను ఏర్పాటుచేయడం జరిగిందని మధిర సిఐ జె.వసంత్‌కుమార్ తెలిపారు. ప్రజలు,వర్తక వ్యాపారవర్గాలకు చెందిన వారు ఇతరులు ఎవరైనా ప్రస్తుత ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు కార్లు,ద్విచక్ర వాహనాలలో కాని ఇతర ప్రయాణ వాహనాలలో కాని నిషేధిత వస్తువులతో పాటు మద్యంను తరలించరాదని, అలాగే రూ.50వేల కంటే అదనంగా నగదును వెంట తీసుకుని వెళ్లాల్సిన అవసరం ఏర్పడినప్పుడు తప్పనిసరిగా సదరు నగదుకు నిర్దిష్టమైన ధృవీకరణపత్రాలను కలిగి ఉండాలని సిఐ తెలిపారు. నిబంధనలకు అతీతంగా ఎవరు వ్యవహరించినా చట్టరీత్యాచర్యలు చేపట్టడం జరుగుతుందని, సరైన పత్రాలు, ఆధారాలు లేని నగదును సీజ్‌చేయడం జరుగుతుందని, అన్నివర్గాల ప్రజలు దీనిని గుర్తించి ప్రయాణాలు సాగించాలని ఆయన కోరారు. ఆంధ్రాప్రాంతం నుండి మధిర ప్రాంతం మీదుగా ఆంధ్రాప్రాంతానికి ప్రయాణించే వారు కూడా ఈనిబంధనలను పరిగణలోకి తీసుకోవాలని ఆయన తెలిపారు.

## డామిట్ కథ అడ్డం తిరిగింది

చిమ్మచీకట్ల రాజమార్గంలో వర్కులు చేజిక్కించుకోవడం ఇక్కడే కాదు దేశమంతా జరుగుతున్నదే. ఓ ముగ్గురు నలుగురు సంఘటితై వాళ్ళల్లో వాళ్ళే వర్కులను పంచేసుకుని, తదనుగుణంగా తెలివిగా ఈ ప్రక్రియలో పాల్గొంటారు. మరి ఒకే దరఖాస్తు వస్తే టెండర్ రద్దవుతుంది కాబట్టి ఆ ఇబ్బంది కూడా లేకుండా పో చేస్తారు. ఇక్కడా అదే జరిగింది. ముందుగానే ఎవరి వాటాలు వారికి అందించేశాక.,ఇప్పుడు పెద్ద చిక్కొచ్చిపడింది. ఈ ఐదింట్లో నాలుగు మాత్రం ఇంచక్కా వారనుకున్నట్లే జరిగింది. టెండర్ ఎవరికి దక్కాలని స్కెచ్ వేశారో వారి కాళ్ళదగ్గరికే వచ్చి పడ్డాయట. కానీ పాపం..,మరో ప్రధాన వ్యాపారవేత్త అడ్వాన్స్ బుకింగ్ మాత్రం బెడిసి కొట్టినట్లు అత్యంత విశ్వసనీయ సమాచారం. పథకం దారితప్పి "ఇంకో అనూహ్య వ్యక్తి కూడా" ఈ టెండర్‌లో పాల్గొనడంతో కళ్ళు బైర్లు కమ్మాయట. ఇదేంటి ఇలా పోటీ ఎదురైందని కంగారుపడి ఆ పోటీదారుకి ఫోన్‌లు కొట్టించారు. "మీరిలా అడ్డం పడటం బాలేదని.,ఆమాట ముందే చెబితే మీకు కూడా ఏదోఒక ఏర్పాటు చేసేవాళ్ళం కదా.,వద్దు ఇలాంటి పనులు వద్దు.,ఉపసంహరించుకోండి" అంటూ సున్నిత మందలింపుతో కూడిన మొబైల్ హెచ్చరిక జారీ అయింది. ఎవరో కాదు వాళ్ళు కూడా ఇదే పార్టీలోని ప్రముఖ కుటుంబీకులే. దశాబ్దాల తరబడి రాజకీయాల్లో నిస్వార్ధసేవను అందించిన వారే. అంచేత ఈ మొబైల్ వార్నింగ్ ని వారంతగా లెక్కపెట్టే బాపతు కాదు. పైగా ఇన్నాళ్ళూ మీవల్ల మాకు ఒరిగిందేంటంటూ ఎదురు ప్రశ్నించినట్లు సమాచారం. ఎట్టిపరిస్థితుల్లోనూ పోటీనుంచి తప్పుకునేది లేదని భీష్మించుక్కూర్చున్నారు. ఇప్పుడేం చేయాలి ? అడ్వాన్సులు తిరిగి ఇవ్వడమా లేక ఇంకేదైనా రాజీ ఫార్ములా ఉన్నదా ? అని పార్టీ మల్లగుల్లాలు పడుతున్నదట. పోనీ ఈ అడ్వాన్స్‌హోల్డర్లకు మరో దాంట్లోనుంచి తీసి పెట్టడమో లేదా మిగిల్చిపెడమో చేద్దామా అంటే మన పుణ్యకాలం ఐపోయె. ఎన్నికల షెడ్యూల్ వచ్చిపడే. ఇలాంటి అడ్వాన్స్ పేదరాసి పెద్దమ్మకథలు రేపటినుంచి ఎన్నెన్నో వీధిలో పడబోతున్నాయి. డిపార్ట్‌మెంట్ హెడ్‌లకు, రాజకీయ ప్రముఖులకు ముందుగానే నజరానాలు సమర్పించుకుని తెచ్చుకున్న ప్రతీ వర్కుల నేపథ్యపు భాగోతాలకు ఆదీఅంతం ఉండనట్లే కనిపిస్తున్నది. వీటికి సంబంధించి ప్రభాతవార్త అనేక ఆధారాలను సేకరించింది. ఇంతకీ చెప్పొచ్చేదేమంటే ప్రధానంగా ఐటీడీఎ అశ్వారావుపేట సబ్‌డివిజన్ వారు ఎందుకో వేలు పెట్టినా వివాదమే అవుతున్నది. నిన్నటికి నిన్న " ఓ ఇంజనీర్ గారు ఓ ప్రజాప్రతినిధి ఫోన్ చేసి.,ఓ రాజ్యాంగేతర శక్తి మీకు వర్కులు మంజూరు చేసింది వాటిని చేసుకుంటారా " అని అడిగారట. ఇంకేముంది ఆ ప్రతినిధి తోకతొక్కిన తాచులా లేచారు. నా స్టేటస్ ఏమిటి నాకు వాళ్ళెవరో తాడూబొంగరం లేని వాళ్ళు వర్కులు ఇవ్వడమేమిటంటూ నిప్పులు కురిపించానని స్వయానా ప్రభాతవార్తతోనే ఆయన ఫోన్‌లో వెల్లడించారు. ఇదీ వరస.

## దరఖాస్తుల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు, ఉన్నత విద్య కమిషనరేట్ వారి ఆదేశానుసారం, అతిథి అధ్యాపకులుగా పనిచేయుటకు కళాశాల ప్రధా నాచా ర్యులు డాక్టర్ జాన్ మిల్టన్ అభ్యర్థులు నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు సోమ వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 10మరియు 11వ తేదీ సాయంత్రం 5లోపు దర ఖాస్తులు స్వీకరించబడునని, 12వ తేదీ ఉదయం 10నుండి అభ్య ర్థుల ఒరిజినల్ సర్టిఫికెట్ వెరిఫికేషన్ మరియు డెమో క్లాసు ఉంటుందని, అదే రోజు సాయంత్రం ఫలితాలు వెల్లడి ఉంటుందని తెలిపారు. పోస్టుల వివరాలు ఇంగ్లీష్, కామ ర్స్, ఫిజిక్స్, తెలుగు సబ్జెక్టులకు ఒక్కొక్క పోస్టులు కలదని, జనరల్ అభ్యర్థులకు సంబ ంధిత పోస్ట్ గ్రాడ్యుయేషన్ నందు 55శాతం మార్కులు, ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు గ్రాడు యేషన్ నందు 50శాతం మార్కులు తప్పనిసరిగా కలిగి ఉండాలని పేర్కొన్నారు. పీ హెచ్‌డీ, నెట్ లెదా సెట్ అర్హతలు కలిగిన అభ్యర్థులకు ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.

## తల్లాడలో రూ. 5 లక్షల నగదు అందజేత

తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త

మండల కేంద్రమైన తల్లాడలో రూ. 5 లక్షల నగదును తల్లాడ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తల్లాడ ఎస్సై పి. సురేష్ ఆధ్వర్యంలో తల్లాడ రింగ్ రోడ్ సెంటర్లో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా ఓ వ్యక్తి ద్విచక్ర వాహనంపై రూ. 5 లక్షలు తీసుకెళ్తుండగా పట్టుబడ్డాడు. ఆ నగదుకు సంబంధించిన ఎటువంటి పత్రాలు లభించకపోవడంతో నగదును సీజ్ చేశారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీల్లో రూ.5లక్షలు పట్టివేత

వైరా, అక్టోబర్09, ప్రభాతవార్త:

వైరాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రింగు రోడ్డు సెంటర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా కారులో తరలిస్తున్న రూ.5లక్షలను పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వెస్ట్ గోదావరి జిల్లాకు ఎందిన తెలుగుదేశ పార్టీ నాయకురాలు మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఇమ్మని రాజేశ్వరి తన వ్యవసాయ భూమికి చెందిన రూ.5లక్షలను తీసుకొని



హైదరాబాద్ కారులో వెళుతుండగా వైరా రింగు రోడ్డు సెంటర్‌లో ఎస్సై మేడా ప్రసాద్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఎలాంటి అనుమతి పత్రాలు లేవని నగదు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న రూ.5లక్షలు నగదును ఐటి అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ తన వ్యవసాయ భూమిలో పంటకు వచ్చిన నగదును హైదరాబాద్ తీసుకు వెళుతున్నానని తెలిపారు. ఎస్సై ప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల కోడ్ నిబంధనలో ఉన్న కారణంగా పోలీస్ చెక్ పోస్ట్‌లో తనిఖీలు చేపట్టాలని తెలిపారు.

## ఇవిఎంల భద్రత రిషిప్షన్ కేంద్రాల ఏర్పాట్లు పరిశీలన

### జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్

ఖమ్మం,అక్టోబర్ 9, ప్రభాతవార్త :

శాసన సభ ఎన్నికల దృష్ట్యా ఇవిఎంల భద్రత, రిషిప్షన్ కేంద్ర ఏర్పాటుకు ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్లు లోని శ్రీ చైతన్య ఇంజినీరింగ్ కళాశాల, ఖమ్మం నగరంలోని సెయింట్ జోసెఫ్



హైస్కూల్‌లను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఈవిఎంల భద్రతకు గదులు, భద్రత దృష్ట్యా చేపట్టాల్సిన చర్యల గురించి పరిశీలించారు. అనంతరం రిషిప్షన్ కేంద్ర ఏర్పాటు, భోజన ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్‌ల ఏర్పాట్లపై కళాశాల చుట్టూ తిరిగి పరిశీలించారు. బ్యారికేడ్ల ఏర్పాటు విషయమై అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, మున్సిపల్ డిప్యూటీ కమీషనర్ మల్లేశ్వరి, ఏసీపీలు గణేష్, బస్వారెడ్డి, ఎలక్షన్ డీటీ రవీందర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### సెక్యూరిటీ గార్డుపై దాడిని ఖండించిన ఏఐటీయూసీ

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఆర్జీ-3లో జీఎం కార్యాలయంలో విధులను సెక్యూరిటీ గార్డుపై దాడికి పాల్పడిన బీఆరెస్ నాయకుల తీరుకు వ్యతిరేకంగా ఇల్లెందులో సెక్యూరిటీ గార్డులు నల్లబ్యాడ్జీలను ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం సెక్యూరిటీ కార్యాలయంలో ఫిట్ సహాయ కార్యదర్శి దాట్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సర్పంచ్ భర్త శ్రీనివాస్ అనుచరులతో కలసి సెక్యూరిటీ గార్డుపై దాడిచేసి తీవ్రంగా గాయపర్చారన్నారు. అధికారం ఉందనే అహంతో బీఆరెస్ నాయకులు పేట్రేగిపోతున్నారని అన్నారు. ఇప్పటికైనా సెక్యూరిటీ గార్డుపై దాడిచేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కామరాజు, శ్రీనివాస్,రవి,బిందాలాల్, అన్వర్, పవన్‌కుమార్, భాస్కర్, రాంచందర్‌రెడ్డి, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు

## పేకాట రాయుళ్లని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త : పేకాట రాయులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో ఆదివాం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు ఇలా ఉన్నాయి.ఆరుగురు వ్యక్తులు జూదం ఆడుతున్నారనే సమాచారంను అందుకున్న పోలీసులు హుటా హుటిన అక్కడికి వెళ్లి పేకాట స్థావరం పై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు.ఈ మేరకు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ సారధ్యంలో పోలీసులు కేసును విచారిస్తున్నారు.

## ఎన్నికల నియమావళిని ప్రతిఒక్కరూ పాటించాలి: ఎస్సై శంకర్‌రావు

### కారులో తరలిస్తున్న నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు

కొణిజర్ల,అక్టోబర్09,ప్రభాతవార్త: తెలంగాణలో సోమవారం మధ్యాహ్నా వెలువడిన ఎన్నికలు ప్రక్రియ నియమావళి అమలులోకి రావడంతో వెంటనే పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా చెక్‌పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం వాహనాలు చెకింగ్ చేస్తున్నారు. ఈ ప్రక్రియలో భాగంగా సోమవారం సాయంత్రం పోలీసులు కొణిజర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్‌పోస్ట్ వదనద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా కల్లూరు వైపు నుండి ఖమ్మం



వెళుతున్న ఒ కారు చెక్‌చేయగా అందులో తరలిస్తున్న రూ.2.40లక్షల నగదును పోలీస్ గుర్తించి కారులో ఉన్నవారిని సంబంధించి పత్రాలు చూపమని అడుగగా వారు చూపించలేదని అన్నారు. దీంతో పోలీస్ వారు అక్రమంగా డబ్బును తరలిస్తున్నట్లు పరిగణించి స్వాధీనం చేసుకున్నామని స్థానిక కొణిజర్ల ఎస్సై శంకర్‌రావు తెలిపారు. సంబంధించిన పూర్తి సమాచారం తెలవాల్సి ఉంది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ నియమాలు అమలులోకి వచ్చినందున ఎవరైనా ప్రజ తమ నగదును ఎటువంటి పత్రాలు లేకుండా తీసుకొని ప్రయాణం చేస్తే అది ఎన్నికల నియమావళి ప్రకారంచ చట్టవిరుద్ధంగా భావించి అట్టి నగదును స్వాధీనం చేసుకోవడం జరుగుతుందని ప్రజలు అట్టి ఎన్నికల నియమావళిని పాటించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

## దుర్గయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు



తిరుమలాయపాలెం, అక్టోబర్ 9, ప్రభాతవార్త : మండలంలోని జూపెడ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు దుర్గయ్య సోమవారం మృతి చెందారు. ఈ సందర్భంగా ఆయన మృతదేహాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, చావా శివరామకృష్ణలు సందర్శించి నివాళులర్పించారు. అనంతరం దుర్గయ మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలిపి ఆయన ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. నివాళులర్పించిన వారిలో పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, సినియర్ నాయకులు పైనంపల్లి గోపాలరావు, అరవింద్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, పాలేరు నియోజకవర్గ నాయకులు చావా శివరామకృష్ణ, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శి వెంకటేష్‌కు ఘన సన్మానం



కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త: కామేపల్లి మండలం పొన్నెకల్ పంచాయితీ కార్యదర్శి భూక్యా వెంకటేష్‌ను సోమవారం ఘనంగా సన్మానించారు.పంచాయితీలో సంవత్సరం కాలం బాధ్యతయుతంగా సమర్ధవంతంగా అంకితభావంతో విధులు నిర్వహించడంతోపాటు విశిష్ట సేవలు అందించి తాళ్లగూడెం పంచాయితీకి బదిలీ కావడంతో ఉపాధి కూలీలు, ఎస్సీ కాలనీ వాసులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.తనకు సహకరించినందుకు పాలకవర్గ సభ్యులు, పంచాయితీ ప్రజలు,ప్రజాప్రతినిధులకు కార్యదర్శి వెంకటేష్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రైవేట్ ఉపాధ్యాయుడు మృతి

తల్లాడ, అక్టోబర్ 09, ప్రభాతవార్త: మండల పరిధిలోని అన్నారుగూడెంకు చెందిన ప్రైవేట్ ఉపాధ్యాయుడు సంబళ్ళ ప్రసాదరావు (45) మృతిచెందాడు. గత నాలుగు రోజుల నుండి జ్వరం రావడంతో ఖమ్మం ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు. ప్రసాదరావు స్థానిక యూనివర్సల్ విద్యాలయంలో భౌతిక శాస్త్రం ఉపాధ్యాయుడు. విద్యను బోధించే విషయంలో విద్యార్థులతో మమేకమై ఉండేవారని ఆయన మరణంతో ఇటు పాఠశాలలో, అటు అన్నారుగూడెంలో విషాదం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టికె ప్రసన్నన్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ప్రసాదరావు కడసారి చూపు కోసం అన్నారుగూడెం తరలివెళ్ళారు.



## వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



కారేపల్లి, అక్టోబర్ 9, ప్రభాతవార్త : ఎన్నికల సంఘం అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన కారణంగా కారేపల్లి, ఇల్లందు రహదారి మార్గంలో గేటు వద్ద వాహనాలను సోమవారం కారేపల్లి ఎస్సై పి రామారావు పర్యవేక్షణలో విస్తృతంగా తనిఖీ నిర్వహించారు. ఈ ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా వాహనదారులు నడుచుకోవాలని పోలీసులు పరిశీలనలో సహకరించాలని ఎస్సై కోరారు. ఈసీ నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి దగ్గర రూ. 50వేలకు మించి నగదు ఉండకూడదు. అంతకంటే ఎక్కువగా ఒక్క రూపాయి ఉన్నా అధికారులు సీజ్ చేస్తారు. ఒకవేల అంతకంటే ఎక్కువ మొత్తాన్ని వెంట తీసుకెళ్తే ఆ నగదు ఎక్కడిది...? ఎందుకు తీసుకెళ్తున్నారనే ఖచ్చితమైన ఆధారాలతో పాటు రసీదులు చూపించాలి. బంగారం, వెండి కొనుగోలు చేసినా బిల్లులు తప్పనిసరిగా చూపించాలి. కొనుగోళ్ళు, అమ్మకాలు, ఆస్పత్రుల బిల్లుల చెల్లింపులకు సంబందించిన నగదు అయినా వాటిని రసీదులు చూపించాల్సి ఉంటుంది. ఇకపై ఎన్నికల కోడ్ ముగిసే వరకు ఏ వ్యక్తి దగ్గర రూ. 50వేల నగదుకు మించి డబ్బులు ఉన్నా అధికారులు సీజ్ చేయనున్నారు.

## ఆరోగ్యకరమైన పోస్టులు పెట్టాలి



### రాజకీయ పార్టీల నాయకులతో సిఐ రాజిరెడ్డి

ఖమ్మం రూరల్, అక్టోబర్ 09, ప్రభాతవార్త: ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున్న ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో ఆరోగ్యకరమైన పోస్టులు పెట్టాలని ఖమ్మం రూరల్ సిఐ రాజిరెడ్డి సూచించారు. సోమవారం ఖమ్మం రూరల్ పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ వెంకటకృష్ణతో కలిసి అన్ని రాజకీయ పార్టీల సోషల్ మీడియా నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ప్రతి ఒక్కరూ సోషల్ మీడియాలో ఆరోగ్యకరమైన పోస్టులు పెట్టాలని, వ్యక్తిగతంగా ఎవరినీ దూషించరాదని, విమర్శలు మితిమీరి చేయకూడదన్నారు. ఒకవేళ ఇబ్బందికరంగా పోస్టులు పెడితే గ్రూప్ అడ్మిన్, పోస్టు చేసిన వారిపై నాన్‌బెయిల్‌బుల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని చెప్పారు.

## ఎన్నికల నియమావళిపై ప్రత్యేక సమావేశం



అన్నపురెడ్డిపల్లి, అక్టోబరు 09, ప్రభాతవార్త: తెలంగాణాలో ఎన్నికల షెడ్యూల్ విడుదలవటంతో సోమవారం ఎన్నికల నియమావళిపైస్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మండల అధికారులతో నోడల్ అధికారి (పంచాయతీరాజ్ శాఖ డివిజనల్‌అధికారి) రామం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలింగ్ స్టేషన్ల వద్ద వసతులు, ఓటరు జాబితా ప్రదర్శనలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరూ బాద్యతగా ఓటు వేసేలా అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో తహశీల్దార్ జగదీశ్వరప్రసాద్, ఎంపిడిఓ అన్నపూర్ణ, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు కనీస వేతనం 18వేలు ఇవ్వాలి

కురవి, అక్టోబర్09, ప్రభాతవార్త: ఆశావర్కర్లకు కనీస వేతనంగా రూ.18వేలు చెల్లించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. సోమవారం బిఆర్‌టియుకు చెందిన 77మంది ఆశా కార్యకర్తలు సిఐటియులో చేరగా వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు.

## హరిచందనకు మదన్‌లాల్ నివాళులు

వైరా,అక్టోబర్09,ప్రభాతవార్త: వైరా పాత బస్టాండ్ పెట్రోల్ బంక్ సమీపంలో అనుమోలు హరిచందన డెంగ్యూ వ్యాధితో మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే మదన్‌లాల్ అక్కడికి వెళ్లి హరిచందన భౌతికఖాయం వద్ద పూలమాల వేసి నివాళులు అర్పించారు. నాల్గో వార్డులో మూడు ముంతల చంద్రమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు.




## చర్ల తహసిల్దార్‌గా అనంత రామకృష్ణ

చర్ల ప్రభాతవార్త:



చర్ల నూతన తహసిల్దార్‌గా అనంత రామకృష్ణ సోమవారం పదవి బాధ్యయలు స్వీకరించారు. ఇప్పటివరకు తహసిల్దార్ బాధ్యతలు నిర్వహించిన రంగు రమేష్ కలెక్టర్‌కు బదిలీ అయ్యారు. కలెక్టరేట్‌లో సూపరెంటెంట్‌గా విధులు నిర్వహిస్తూ ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు ఈ బదిలీ జరిగింది.

## దళిత బంధు పథకంను పారదర్శంగా అమలు చేయాలి -సీపీయం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దళిత బంధు పథకంను పారదర్శంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దార్ రాజారావుకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కమీటీ సభ్యులు పాల్గొని మాట్లాడుతూ..దళిత బంధు పథకానికి లబ్ధిదారులను గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాప్రతినిధుల ద్వారా ఎంపిక చెయ్యటం వలన ఆశ్రిత పక్షపాత ధోరణికి అవకాశం ఉంటుందని అందువలన పారదర్శకంగా ఉండాలంటే గ్రామ సభల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయ్యాలని కోరారు. అలాగే గృహలక్ష్మి పథకానికి అర్హత గల నిరుపేద కుటుంబాలందరికి ఇళ్ళు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండల కమిటీ సభ్యులు బయ్యారాము, ఎస్‌కె అబేదా మరియు సభ్యులు కె నాగమణి, నిమ్మల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతమైన నేత్ర వైద్య శిబిరము

భద్రాచలంఅర్భన్, ప్రభాతవార్త :



భద్రాచలంలోని పాత ఎల్‌బిసి ఆఫీసు రోడ్డులో గల ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ భద్రాచలం డివిజన్ కార్యాలయంలో ఉచిత కంటి వైద్య శిబిరంను భద్రాచలంలోని ప్రముఖ వైద్యులు డాక్టర్ ఈటె ఉదయ్ రిబ్బను కత్తిరించి కంటి పరీక్షలను ప్రారంభించారు. అనంతరం శరత్ మాక్సి జన్ కంటి ఆసుపత్రి వరంగల్ వారిచే పరీక్షలు నిర్వహించి, క్యాటరార్టు కలిగిన వారిని గుర్తించి సోమవారం వారి వాహనంలో వరంగల్‌కు తరలించారు. వీరికి ఆపరేషన్లు నిర్వహించి అనంతరం తిరిగి భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయం వద్ద దింపుతారని వీరికి ఉచిత వైద్యం, ఉచితంగా మందులు, రవాణా వసతి సౌకర్యం కూడా కల్పిస్తారని ఆల్‌పెన్షనర్స్ డివిజన్ అధ్యక్షుడు బంధు వెంకటేశ్వరరావు తెలిపారు. ముందుగా వైద్యుడు డాక్టర్ ఈటె ఉదయ్ మాట్లాడుతూ..ఆల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అభినందించారు. అలాగే అనేకమందికి కంటిచూపు ప్రసాదించినందుకు వరంగల్ మ్యాక్సీ విజన్ ఆసుపత్రిని, వారి సిబ్బందిని అభినందించారు. ప్రధాన కార్యదర్శి కెఎస్‌ఎల్‌వి ప్రసాద్, కోశాధికారి డి కృష్ణమూర్తి, అధ్యక్షులు వై మంగయ్య, నాయకులు సుబ్బయ్య చైదరి, కిషన్‌రావు, టి శివ ప్రసాద్, అక్కయ్య, ఎస్ రాజబాబు, డి వెంకటేశ్వర్లు, వీ రంగయ్య, పాల్గొన్నారు.

## నూతన అటవీ చట్టాన్ని రద్దు చేయాలి

### -టీపీజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన అటవీహక్కుల చట్టాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 3 పునఃరుద్ధరణకు ఆర్డినెన్స్ చేయాలని టీఏజీఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కారం పుల్లయ్య డిమాండ్ చేశారు. దుమ్ముగూడెం మండలం మారాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని ఉన్న తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా కారం పుల్లయ్య మాట్లాడుతూ .. ఆదివాసీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన నూతన పర్యావరణ అటవీ చట్టాన్ని రద్దు చేయాలని, ఆదివాసీలపై కేంద్రం ప్రేమ ఉన్నట్లు ముసలి కన్నీరు కారుస్తుందని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఆదివాసీలపై దాడులు పెరిగాయని ఆయన దుయ్యబట్టారు. అమిత్‌షా అదిలాబాద్ జిల్లా పర్యటన సందర్భంగా ప్లకార్డులతో వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ తొడెం తిరుపతిరావు, పెసా కమిటీ చైర్మన్ సున్నం వెంకటేశ్వర్లు, సోందె చిన్నమ్మి, రవి, సందీప్, నాగరత్నం, గణేష్, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిన దుమ్ముగూడెం గ్రామ సీపీయం నాయకులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామానికి చెందిన కొందరు సీపీయం పార్టీ నాయకులు సోమవారం బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. బీఆర్‌ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. దుమ్ముగూడెం సీపీయం గ్రామశాఖ అధ్యక్షుడు బర్రి నర్సింహారావు, వేముల వెంకటేశ్వరరావు, జంగం రాజేష్‌లకు పార్టీ కండువాను కప్పి బీఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ చేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్ష, కార్యదర్శులు అన్నె సత్యనారాయణమూర్తి, కణితి రాముడు, అపకా వీర్రాజు, జెట్టి రామకృష్ణ, కొత్తూరు సీతారామారావు, రబ్బాని, ఆత్మారామచంద్రస్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ ఓర్సా అశోక్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌కు గురై యువకుడు మృతి ..?

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

దుమ్ముగూడెం విద్యుత్ సబ్ స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్న చర్ల మండలం రాళ్ళగూడెం గ్రామానికి చెందిన తాటి కోటేశ్వరరావు (27) విద్యుత్‌షాక్‌కు గురై సోమవారం మృతిచెందినట్లు కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. మృతుడు కోటేశ్వరరావు దుమ్ముగూడెం సబ్‌స్టేషన్‌లో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో గంగోలు గ్రామం వద్ద విద్యుత్ లైన్‌లు మరమ్మత్తులు చేయుటకు విద్యుత్ శాఖ సిబ్బంది వారితో పాటు తీసుకుని వెళ్ళి మరమ్మత్తులు నిర్వహిస్తుండగా కోటేశ్వరరావుకు విద్యుత్ షాక్ సంబవించి కిందపడినట్లు తెలుస్తుంది. దీంతో విద్యుత్ శాఖ సిబ్బంది అతనిని దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించగా మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీంతో విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు, బంధువులు దుమ్ముగూడెం సబ్ స్టేషన్ వద్ద భద్రాచలం – చర్ల ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. మృతుని కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలంటూ వారు డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా విద్యుత్ మరమ్మత్తులు నిర్వహిస్తుండగా కోటేశ్వరరావుకు ఫిడ్స్ వచ్చిందని, దీంతో వెంటనే సమీపంలో ఉన్న దుమ్ముగూడెం పీహెచ్‌సీకు తరలించగా అతడు మృతిచెందినట్లు విద్యుత్ శాఖ అధికారులు మృతుని కుటుంబసభ్యులకు తెలిపారు.

## గృహలక్ష్మి పథకాన్ని అర్హులైన పేదవారితో భర్తీ చేయాలి

భద్రాచలం(క్రైం),ప్రభాతవార్త:



భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో ఉన్నటువంటి కొమరం భీం విగ్రహం వద్ద ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అత్యవసర ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సొందె మల్లుదొర అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూప నాగేశ్వరారవు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మి పథకాన్ని ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి బీద ప్రజలను తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ఏజెన్సీ ప్రాంత వాసులు గూడుకు నోచుకోలేని వారిని గుర్తించి వారికి పూర్తిస్థాయిలో గృహలక్ష్మి ఇంటి పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి పథకాన్ని పూర్తిస్థాయిలో అర్హత కనిపించేలా ఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టాలని పకడ్బందీగా చేసే దిశగా ఏజెన్సీ బాసు అయినటువంటి పీఓ చర్యలు చేపట్టి ఈ పథకాన్ని పేదలకి అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రభుత్వాధికారులని డిమాండ్ చేశారు. ఆదివాసీ సంక్షేమ పరిషత్ వాజేడు మండల అధ్యక్షులు లొడిగ నరసింహారావు, మండల ఉపాధ్యక్షుడు హరినాథ్, వెంకటాపురం మండల అధ్యక్షుడు త్రినాథ్, ఎటురునాగారం డివిజన్ అధ్యక్షుడు టింగ బుచ్చయ్య, ఉపాధ్యక్షుడు తురస చంటి దొర, చర్ల మండల నాయకులు సోయం శ్రీను, మోడం విజయరామ్, దుమ్ముగూడెం మండల నాయకులు కోరం మురళి, కొమరం నరేష్, భద్రాచలం ఆదివాసీ సంక్షేమ పరిషత్ కిమటీ తదితరులు పాల్గొన్నారు.

## కాన్షిరాం ఆశయ లక్ష్యం కోసం కృషి చేయాలి

### -బీఎస్పీ మండల అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కాన్షిరాం ఆశయ సాధనాలే లక్ష్యంగా కార్యకర్తలు కృషి చేయాలని బహుజన సమాజ్ పార్టీ దుమ్ముగూడెం మండలం అధ్యక్షుడు కంచర్ల సింహాద్రి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కమలాపురం గ్రామంలో ఆ పార్టీ సెక్టార్ అధ్యక్షుడు వర్సా ప్రసాదరావు ఆధ్వర్యంలో కాన్షిరాం 17వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాన్షిరాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బడుగు, బలహీన వర్గాలకు అభ్యున్నతే ధ్యేయంగా పనిచేసిన కాన్షిరాం ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు బహుజన సమాజ్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వర్సా పెదనాగేశ్వరరావు, కాక రామారావు, కంగాల సురేష్, బొర్ర రాజు, కాక నాగేశ్వరరావు, పర్షిక రాముడు, మడకం బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన ఆశ్రమ విద్యార్థులను తల్లిదండ్రులకు అప్పగింత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :


దుమ్ముగూడెం మండల పరిధిలోని కొత్తపల్లి గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో అదృశ్యమైన ఇద్దరు విద్యార్థులను ఆచూకీ కనుగొని వారిని దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ వద్ద విద్యార్థుల తల్లిదండ్రులకు సోమవారం అప్పగించారు. వివరాలలోకి వెళితే .. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న యాలం భార్గవ్, కల్లూరు సంతోష్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు, ఈ నెల 7వ తేదీన ఉదయం ఆశ్రమ పాఠశాల నుండి ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయారు. దీంతో హాజరు వేసే క్రమంలో విద్యార్థులు లేకపోవడంతో సిబ్బంది చుట్టుపక్కల వెతక సాగి తల్లిదండ్రులకు సమాచారం అందించారు. పాఠశాల హెచ్.ఎం మడకం మోతీరు దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో విద్యార్థుల అదృశ్యంపై ఆదివారం ఫిర్యాదు చేశారు. విద్యార్థుల బంధువులు, పాఠశాల సిబ్బంది ఆ ఇద్దరి విద్యార్థుల ఆచూకీ కోసం వెతక సాగగా దుమ్ముగూడెం మండలం మహదేవపురం గ్రామం వద్ద విద్యార్థులు బంధువుల ఇంటి వద్ద ఉన్నట్లు సమాచారం తెలియడంతో మహదేవపురం గ్రామం వెళ్ళి విద్యార్థుల ఆచూకీ కనుగొని ఇద్దరు విద్యార్థులను దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌కు తరలించారు. దుమ్ముగూడెం పోలీసుల సమక్షంలో ఇద్దరు విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి వారిని తల్లిదండ్రులకు పోలీసుల సమక్షంలో అప్పగించారు. విద్యార్థుల అదృశ్యం సుఖాంతం అవ్వడంతో పాఠశాల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# మధిర మీదుగా ఆంధ్రా నుండి అక్రమ ఇసుక రవాణా

## -అర్ధరాత్రిళ్ళు వైరా ఏటినుండి ఆగని దందా

మధిర,అక్టోబర్09ప్రభాతవార్త

అడ్డు అదుపులేకుండా అర్ధరాత్రి అక్రమంగా ఇసుకను తరలించేందుకు మాఫియాగా మారిన కొందరు చేస్తున్న ఆగడాలు ఆగేలా లేకుండా పోతున్న పరిస్థితి. ఆంధ్రాప్రాంతం నుండి తెలంగాణ సరిహద్దుగా ఉన్న మధిర సర్కిల్ నుండి అక్రమంగా లారీలతో నిబంధనలకు విరుద్దంగా ఇసుకను తరలిస్తున్నారు. కేవలం రాత్రి వేళల్లో విరివిగా కొనసాగుతున్న ఈవ్యవహారం లో పెద్ద ఎత్తున సెటిల్‌మెంట్‌లు లాబీయింగ్‌లు కొనసాగుతున్నట్లు విశ్వసనీయసమాచారం. ఇదిలా ఉండగా సర్కిల్ పరిధిలో నిత్యం డేగకళ్ళలో పహారా కాస్తున్న పోలీసుల కళ్ళుగప్పి పెద్దఎత్తున వైరా,కట్టలేరు,మున్నేరు నదుల నుండి ప్రభుత్వ అభివృద్ధిపథకాలకు ఇసుకను తరలిస్తూ స్థానికంగా ముఠాలుగా ఏర్పడిన వ్యక్తులు అధికారులతో,రాజకీయప్రజాప్రతినిధులతో సమన్వయం ఏర్పర్చుకుని నెలవారి మామూళ్ళను చెల్లిస్తున్నామని, తమను ఆడ్డుకునే వారెవరంటూ విచ్చలవిడిగా రాత్రి వేళల్లో యధేచ్ఛగా ఈదందాను కొనసాగిస్తున్నారు. అంతరాష్ట్ర సరిహద్దు మీదుగా జరుగుతున్న అక్రమ రవాణా ఒకవైపు, స్థానిక ముఠాలు చేస్తున్న అక్రమరవాణా మరోవైపు రాత్రివేళల్లో ప్రజలకు కునుకులేకుండా చేస్తుండగా, మరోవైపు ప్రభుత్వ ఖజానాకు



గండివేస్తూ రోజువారి లక్షల రూపాయలను సొమ్ముచేసుకుంటున్న పరిస్థితులు నిత్యకృత్యంగా మారాయి. కంచేచేనుమేసిందన్న చందంగా అటు అక్రమదందాను నియంత్రించాల్సిన మైనింగ్,రెవెన్యూ,పోలీస్‌యంత్రాంగాలు ఎవరికి వారే తమకు పట్టనట్లు వ్యవహరిస్తుండడం విమర్శలకు తావిచ్చేదిగా మారింది. కాగా గడిచిన కొద్దిరోజుల క్రితం మూడు లారీలను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించిన పోలీసులు, ఆతరువాత ఈవ్యవహారాన్ని చూసిచూడనట్లుగా వదిలేస్తుండడం పై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఇదిలా ఉండగా, మధిర మున్సిపాలిటీలో, గ్రామపంచాయితీలలో ప్రభుత్వం ద్వారా చేపడుతున్న కోట్లాది రూపాయల అభివృద్ది పనులకు నిబంధనల మేరకు ఇసుకను స్థానిక రెవెన్యూశాఖ ద్వారా అనుమతిని పొంది సేకరించాల్సి ఉండగా, నామమాత్రంగానైనా ఈదిశగా కూపన్లు పొందకపోవడం, అరకొరగా తీసుకున్న కూపన్లతో ఇష్టారీతిన సరఫరా చేయడం ఒక దందా కాగా, రాత్రి వేళల్లో ప్రత్యేకించి ఓముఠా కేవలం అధికారులను ప్రజాప్రతినిధుల ద్వారా మచ్చికచేసుకుని అక్రమదందాను కొనసాగిస్తుండడం గమనార్హం.

ఉదయం ఎడ్లబండ్లతో-రాత్రిళ్ళు ట్రాక్టర్లతో : అనుమతి లేకుండా నదులు, ఏటి నుండి ఇసుకను తరలించడం నేరం. ఇందుకు బిన్నంగా 15ఏళ్ల క్రితం కాంగ్రెస్‌ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అందుబాటులో ఉన్న సోర్స్ నుండి లబ్దిదారుడు ఇసుకను తెచ్చుకునేందుకు వీలుకల్పిస్తూ ఇచ్చిన మౌఖిక ఆదేశాలతో ఎడ్ల బండ్లతో వందలాదిగా ఇసుకను తరలిస్తున్న పరిస్థితి మధిర సర్కిల్‌లో నిత్యం కొనసాగుతున్న తంతు. ప్రయివేటు భవనాల నిర్మాణాలకు, ప్రభుత్వ పనులకు కూడా ఈబండ్లతో ఇసుకను తరలిస్తున్నా వీటిపై నియంత్రణ లేకపోవడం గుర్తించాల్సిన అంశం. ఈనేపథ్యంలో ఎడ్లబండ్లతో ఇసుకను తరలిస్తే లేని నేరం మేము రాత్రివేళల్లో ట్రాక్టర్లతో తరలిస్తే తప్పేంటని కొందరు అక్రమరవాణా దారులు ప్రశ్నిస్తుండడం పరిస్థితి ఏవిధంగా ఉందో చెప్పకనే చెపుతుంది.

# 9 నుంచే ఎన్నికల కోడ్ అమలు

*- నవంబర్ 3న నోటిఫికేసన్ విడుదల*

*- 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ, 13న స్క్రూట్నీ*

*- నవంబర్ 30వ తేదీన పోలింగ్ - డిసెంబర్ 3న కౌంటింగ్*

*- విలేఖరుల సమావేశంలో కలెక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ వినీత్‌లు వెల్లడి*



కొత్తగూడెం కలెక్టరేట్, - ప్రభాతవార్త:

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నేపద్యంలో ఈనెల 9వ తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక ఆల అన్నారు. సోమవారం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల నేపద్యంలో ఎన్నికల షెడ్యూల్ నిబంధనలను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ డాక్టర్ వినీత్‌లు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు పలు విషయాలను వివరించారు. కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి నవంబర్ 3వ తేదీన నోటిఫికేషన్ విడుదల అవుతుందని జిల్లా కలెక్టర్ చెప్పారు. 3వ తేదీన నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని, 13వ తేదీన స్క్రూట్నీ ఉంటుందని అన్నారు. నామినేషన్‌ఉప సంహారణ చివరి తేదీ నవంబర్ 15 వరకు ఉందని, నవంబర్ 30వ తేదీన ఎన్నికలు నిర్వహించి డిసెంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు ఉంటుందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని నిక్కచ్చిగా పకడ్బందీగా అమలు చేసేందుకు 24 గంటలు పనిచేసే విధంగా 1950 నంబర్‌తో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తామని, కంట్రోల్ రూమ్‌కు సీ విజిల్‌యాప్‌కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి చర్యలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఎన్నికలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడంలో ప్రజలు సమస్యలను కంట్రోల్ రూమ్‌కు కానీ, సీ విజిల్ యాప్‌కు కానీ తెలియజేయాలని, క్వాలిటీ రెస్పాన్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న రాజకీయ పార్టీల నాయకుల ఫోటోలు 24 గంటల్లోగా, ప్రభుత్వ స్థలాల్లో ఉన్న రాజకీయ పార్టీల పోస్టర్లు, బ్యానర్లను గోడలపై రాతలను 48 గంటల్లోగా తొలగించేందుకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల పరిధిలో 1095 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, జిల్లాలో మొత్తం 9,45,094 మంది ఓటర్లున్నారని, వారిలో పురుషులు 4,61,315 మంది, మహిళలు 4,83,741 మంది, 38 మంది ట్రాన్స్ జెండర్లు, 43 మంది ఎన్‌ఆర్‌ఐలు, సర్వీస్ ఓటర్లు 731 మంది, దివ్యాంగ ఓటర్లు 14,930 మంది, 18-19 వయస్సు ఉన్న ఓటర్లు 22,096 మంది, 80 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 13,082 మంది ఉన్నట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ వినీత్ మాట్లాడుతూ... జిల్లాలో 223 పోలింగ్ కేంద్రాలను తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నట్లు చెప్పారు. అభ్యర్థులు ఆయా ప్రాంతాల్లో పర్యటనకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. 24 గంటల పనిచేసే విధంగా అంతర్‌రాష్ట్ర, జిల్లా సరిహద్దుల్లో పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నగదులావాదేవీలు సంబంధించి ఆధారాలను వెంట తెచ్చుకోవాలని, సీజ్ చేసిన నగదుకు తగిన ఆధారాలు చూపిన పక్షంలో 24 గంటల్లో విడుదల చేస్తామన్నారు. ఈ సమావేశంలో డీపీఆర్‌వో శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## బజాజ్ పల్సర్ ఎన్ 150ని ఆవిష్కరించిన సాయి అంజనా బజాజ్



లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:

భారతదేశపు నంబర్‌వన్ మోటార్ సైకిల్ కంపెనీ అయిన బజాజ్‌కి సంబంధించిన పల్సర్ ఎన్ 150 బైక్‌ని సాయి అంజనా మోటార్స్ కొత్తగూడెంలో ఆర్‌టీవో వేణు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నంబర్‌వన్ మోటార్ సైకిల్ సంస్థకు సంబంధించిన ఎన్ 150ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం సాయిఅంజన మోటార్స్ అధినేత ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ... ఈ బైక్ 150సీసీ కెపాసిటీ, 14.5 పీఎస్ పవర్, 12.5 ఎన్‌ఎంటార్క్ కలిగిన పవర్‌ఫుల్ బైక్ అని అన్నారు. సింగిల్ ఛానల్ ఏబీఎస్ లాంటి ఆకర్షణీయమైన లక్షణాలను కలిగి ఉందన్నారు. వెనుకవైపు మోనోషాక్ సస్పెన్షన్, స్పోర్ట్ అండర్ బెల్లీ ఎడ్జెస్ట్ కలిగి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వనజ, ఆశ, అనీల్, శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి : రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:






రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలను భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం పకడ్బందీగా ఎన్నికల నిర్వహణకు సన్దదం కావాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్, జాయింట్ ప్రధాన ఎన్నికల అధికారి సర్ఫరాజ్ అహ్మద్, ఇతర రాష్ట్రస్థాయి అధికారులతో కలిసి రాష్ట్ర శాసనసభకు జరగబోయే సాధారణ ఎన్నికలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ... భారత ఎన్నికల కమీషన్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు 2023కు షెడ్యూల్ విడుదల చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతీ ప్రభుత్వ భవనాల్లో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లికన ప్రాపర్టీస్ వద్ద హోర్డింగ్‌లు, ఫ్లెకీనసలు, ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులను ఆదేశించారు. నవంబర్ 3న అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల అవుతుందని, అప్పటి వరకు ఫ్లెయింగ్ స్క్వాడ్ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, మీడియా సెంటర్ ఏర్పాటు, ఎన్నికల విధుల నిర్వహణ సిబ్బంది శిక్షణ తదితర కార్యక్రమాలు పూర్తి చేయాలని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమరినపంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల, ఎస్పీ డాక్టర్ వినీత్, అదనపు కలెక్టర్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నేరం

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

బాల్య వివాహాల చట్టరీత్య నేరం అని ప్రాజెక్టు కోఆర్డినేటర్ వసుంధర అన్నారు. కైలాష్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్, షేర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని సోమవారం స్థానిక వికాస్ విద్యాసంస్థల అధినేత బిక్కి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. బాల్య వివాహాలను ఎవరు ప్రొత్సహించోద్దని అటువంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం శిక్ష తప్పదన్నారు. బాల్య వివాహాలు చేయడం వలన పిల్లల బంగారు భవిష్యత్తు నాశనమవుతుందని చదువుకునే వయసులో పెళ్లిలు చేయొద్దన్నారు. అనంతరం ఫోక్సోయాక్ట్ 2012, చైల్డ్ లేబర్ యాక్ట్1986గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు శ్రీలత, సుమలత, మొబిలైజర్ హిమబిందు, చిత్తారి సోమన్న, రమేష్, సఖి టీం, కళాశాల అద్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.




# నియోజకవర్గాన్ని వెలుగులతో నింపాం

## - సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వనమా

**పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** నియోజకవర్గాన్ని వెలుగులతో నింపామని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పాల్వంచ మండల పరిధిలోని జగన్నాథపురం పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద నుంచి ఇందిరాకాలనీ వరకు సుమారు రూ.2 కోట్ల వ్యయంతో మంజూరు అయిన సెంట్రల్ లైటింగ్ నిర్మాణపు పనులకు వనమా శంకుస్థాపన చేశారు. రూ.32 లక్షల వ్యయంతో సుజాతనగర్‌లో, రూ.50 లక్షల వ్యయంతో పాల్వంచ కిన్నెరసాని రోడ్‌లో నిర్మించిన సెంట్రల్ లైటింగ్‌ను ఇటీవల ప్రారంభించామని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పంచాయతీరాజ్ డీఈ సత్యనారాయణ, ఏఈ అనీల్, సర్పంచ్ అనీత, బీఆర్ఎస్ మండల అద్యక్షుడు మల్లెల శ్రీరాంమూర్తి, ముత్యాల వీరభద్రం, గంధం వెంగళరావు, నందా నాయక్, కొండం పుల్లయ్యలు పాల్గొన్నారు.



## డీఈవో హామీతో మద్యాహ్న భోజన వర్కర్ల సమ్మె విరమణ

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



సెప్టెంబర్ వరకు పెండింగ్ బిల్స్, వేతనాలు మూడు రోజులు అందిస్తామని డీఈవో వెంకటేశ్వర చారీ ఇచ్చిన హామీతో మద్యాహ్న భోజన వర్కర్లు చేస్తున్న సమ్మెను విరమించారు. ఏఐటీయూసీ అనుబంధ మిడ్డే మిల్ వర్కర్స్ 20 రోజులుగా సమ్మె చేస్తున్నారు. అయితే ఆందోళన కారులతో డీఈవో మాట్లాడటంతో వారు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నుంచి నరాటి ప్రసాద్, దాసం పుష్పవతి, విజయలక్ష్మీలు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ, వనిత క్లబ్‌ల జోన్ మీట్

### - ఎక్కువ అవార్డులు కైవసం చేసుకున్న పాల్వంచ క్లబ్స్



**పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** వనిత, వాసవీ క్లబ్స్‌ల జోన్ మీట్‌ను సోమవారం కొత్తగూడెం తాటిపల్లి రెసిడెన్సీలో ఘనంగా నిర్వహించారు. వాసవీ, వనిత క్లబ్స్ రీజినల్ డిప్యూటీ గవర్నర్ పల్లపోతు సాయిబాబా ఆధ్వర్యంలో ఎనిమిది క్లబ్‌లు సేవా కార్యక్రమంలో ఎవరు ఏమీ చేశారు అనే దాని గురించి మాట్లాడి ఎకునకవ సేవా కార్యక్రమం చేసిన క్లబ్‌కు అవార్డులు ఇచ్చారు. అలా ఎక్కువ సేవా కార్యక్రమాలు చేసిన క్లబ్‌లలో పాల్వంచ క్లబ్ అవార్డులు పంట పండించుకుంది. బెస్ట్ వాసవీ, వనిత వాసవీ క్లబ్ అవార్డు, బెస్ట్ ప్రెసిడెంట్ అవార్డు, బెస్ట్ సెక్రటరీ అవార్డు, బెస్ట్ ట్రెజరర్ అవార్డు, బెస్ట్ మ్యాన్ మైలేజ్ అవార్డు, బెస్ట్ ఫోటోగ్రఫీ అవార్డు, ఈ అవార్డులన్నీ కూడా సదస్సుకు విచ్చేసిన ముఖ్యఅతిథి స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ రాంకిషన్, వాసవీ క్లబ్స్ ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటీవ్ ప్రెసిడెంట్ రేణిగుంట్ల శ్రీనివాస్ చేతుల మీదుగా క్లబ్ అధ్యక్షుడు జూలూరు మల్లేష్, మణి అవార్డులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, ఫణికుమార్, బచ్చు మూర్తి, వీరబాబు, పెండ్యాల రోజాలక్ష్మీ, నిర్మల, కొత్తగుండ్ల తేజ, నాగ, హరీష, రేపాక పద్మజ, వంకధార ఇందిరా, అపోలో వాసవీ, ధనలక్ష్మీ, కల్యాణి, కొప్పరపు సౌజన్య, చుండూరి శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.




## ఘనంగా చేగువేరా, కాన్షీరాం వర్ధంతి

**పాల్వంచ రూరల్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల పాల్వంచ లక్ష్మీదేవిపల్లిలో చేగువేరా వర్ధంతిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వెంకటేశ్వర్లు నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... చేగువేరా జూన్ 14, 1928లో అర్జెంటీనాలో జన్మించాడని, ఆయన బాల్యం నుంచే ఆస్థమ సమస్యతో బాధపడేవారని, చిన్నప్పటి నుంచే ఈయన పేదలపై మక్కువ చూపేవారన్నారు. 1950 సంవత్సరంలో మెడికల్ కాలేజీలో చదివే సమయంలో మొదటగా సైకిల్ యాత్రను చేయడం జరిగిందని, 1954లో మెక్సికో దేశంలో జనరల్ ఆస్పత్రిలో తన వైద్య వృత్తి కొనసాగించారని అన్నారు. మానవ హక్కులకు దూరంగా ఉంచబడిన పీడిత జనులకు విముక్తి చేయడానికి డాక్టర్ అంబేద్కర్ తన జీవితం మొత్తం కృషి చేస్తే ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకొని మరణించే వరకు పోరాడిన గొప్ప మేధావి కాన్షీరాం పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న కలలను నిజం చేసిన వారు కాన్షీరాం, 6 దశాబ్దాల భారత రాజకీయాలను మలుపు తిప్పి ఆదిపత్య కులాలను పెత్తనాన్ని నిరోధించి పీడిత కులాలకు రుచి చూపించిన మహనీయుడు కాన్షీరాం అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు లక్ష్మా, రమణ కుమార్, వెంకటేశ్వర్లు, కృష్ణ, ఉదయ్, సంజయ్, రవిలు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే, ఆయన తనయుడి అరాచకాలతో విస్తుచెందిన ప్రజలు

### - లబ్దిదారులకు కాకుండా అనుచరులకే సంక్షేమ పథకాలు

### - ఆరోపించిన బీజేపీ నాయకులు బైరెడ్డి, పానిశెట్టి

**పాల్వంచ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:**



కొత్తగూడెం ఎమ్మెల్యే, ఆయన తనయుడు, అతని అనుచరులు పేద ప్రజల వద్ద నుంచి అక్రమంగా దళిబందు, డబుల్‌బెడ్‌రూం, గృహలక్ష్మీ పథకాల పేరు మీద అమాయక ప్రజల నుంచి లక్షలు వసూలు చేస్తున్నారని, వారి ఆగడాలతో ప్రజలు విస్తుచెందుతున్నారని బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు ఐసీ టీవీఏఆర్ బోర్డు మెంబర్ బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పానిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.... దళితబందు కేవలం కొంతమంది కార్యకర్తలకు ఇప్పించి వారి వద్ద నుంచి కూడా మూడు నుంచి నాలుగు లక్షలు వసూళ్లు చేశారని, మళ్లీ కొత్తగా దళితబందు రాని వాళ్ల నుంచి ఇప్పిస్తామని చెప్పి రెండు నుంచి మూడు లక్షలు వసూలు చేశారని, ఎన్నికల నోటిఫికేషన్ దృష్ట్యా ఎవరికీ వచ్చే పరిస్థితి లేదని, బాధితులు అప్పు చేసి ఆస్తులు తాకట్టు పెట్టి ఎమ్మెల్యే అనుచరులు తెరాస కార్యకర్తలు వసూలు చేసి ఎమ్మెల్యేకు ఇచ్చారని ఆరోపించారు. గృహలక్ష్మీ పథకంలో కూడా అనర్హులకు కేటాయించి డబ్బులు దండుకున్నారని, కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆలోట్‌మెంట్ లెటర్ ఇచ్చారన్నారు. ఇప్పటికైనా ప్రజలు కళ్లు తెరవాలని, ఎమ్మెల్యే అరాచకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో బీజేపీకి అవకాశం ఇవ్వాలని అన్నారు. మావునూరి ప్రభాకర్, గంధం నాగేంద్ర ప్రసాద్, మాలోత్ ప్రశాంత్, లక్ష్మణ్, అవినాష్, నందిగాం రమణ, మిర్యాల రాధ, సోడే వెంకటమ్మ, సునీత పాల్గొన్నారు.

## తన పొలాన్ని ఆక్రమించుకున్నారంటూ సెల్ టవర్ ఎక్కిన యువకుడు

### - సెల్ఫీ వీడియోతో బయటికి వచ్చిన విషయం

**పాల్వంచ క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** జిల్లాలోని పాల్వంచ మండలం కిన్నెరసానిలోని తన ఇంటిని, పొలాన్ని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారంటూ సెల్‌టవర్ ఎక్కి సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సురుగు గౌతమ్ అనే యువకుడు. పాల్వంచ మండలం కిన్నెరసాని గ్రామానికి చెందిన గౌతమ్ అనే యువకుడు తన ఇంటిని, పొలాన్ని కొంగర అప్పారావు, దినేష్, రమణ అనే వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఆరోపిస్తూ పునుకుల గ్రామ సమీపంలో ఉన్న సెల్ టవర్ ఎక్కి సెల్ఫీ వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్టు పెట్టాడు. గౌతమ్ సెల్ఫీ వీడియోలో మాట్లాడుతూ... తన ఇంటిని , పొలాన్ని కొంగర అప్పారావు, రమణ, దినేష్ అనే వ్యక్తులు



ఆక్రమించుకొని మమ్మల్ని మానసికంగా తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ఆరోపించాడు. తనకు జరిగిన అన్యాయాన్ని తహసీల్దార్‌కు జిల్లా కలెక్టర్‌కు గత ఏడు సంవత్సరాల నుంచి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు జరిగిన అన్యాయానికి బాధ్యులుగా గతంలో పాల్వంచ తహసీల్దార్‌గా పనిచేసిన సతీష్‌కుమార్ శర్మ, ఆర్ఐ, వీఆర్వో, విలేజ్ సెక్రటరీ, పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని, నా ఇంటిని పొలాన్ని ఆక్రమించుకున్న కొంగర అప్పారావు, దినేష్, రమణను చట్టపరమైన చర్యలు తీసుకొని నాకు న్యాయం చేయాలని డిమాండ్ చేశాఉ. నాలాగా ఇంకా ఎవరికి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ఉండాలని ఉద్దేశంతో సెల్ టవర్ ఎక్కి సెల్ఫీ వీడియో ద్వారా సోషల్ మీడియాలో పెట్టానని తెలిపాడు. తనకు న్యాయం చేయకపోతే సెల్‌టవర్‌పై నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడతానని తెలిపాడు. ఈ విషయం తెలుసుకున్న సీఐ వినయ్ కుమార్, ఎస్సై, రెవెన్యూ అధికారులు న్యాయం చేసానతనని హామీ ఇవ్వడంటో గౌతమ్ టవర్ దిగాడు.

# సంక్షేమ పథకాలు అందించడంలో కేసీఆర్ ముందున్నారు

## - గృహలక్ష్మి ప్రొసీడింగ్స్‌ను అందజేసిన ఎమ్మెల్యే వనమా



చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త: పేదలకు సంక్షేమ పథకాలు అందించడంలో సీఎం కేసీఆర్ ముందున్నారని, మూడోసారి సీఎంగా కేసీఆర్ కావడం ఖాయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. చుంచుపల్లి మండలానికి చెందిన సుమారు 200 మంది గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసీడింగ్ కాపీలను ఆయన పంపిణీ చేశారు. అభివృద్ధి చేసే నాయకుడు కావాల లేక డబ్బుల సంచులతో వచ్చే నాయకుడు కావాల ప్రజలే నిర్ణయించుకోవాలని అన్నారు. సీఎం కేసీఆర్, మీ దీవెనలతో మరోసారి కొత్తగూడెం నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ బదావత్ శాంతి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, రెవెన్యూ, సిబ్బంది, లబ్దిదారులు పాల్గొన్నారు.

# 5 కేజీల నిషేదిత గంజాయి పట్టివేత

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త: తెలంగాణలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా ఎలక్షన్ కమీషన్ ఆదేశాలతో జిల్లా డిప్యూటీ కమీషనర్ జనార్ధన్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్ ఆదేశాలతో జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ తిరుపతి ఆధ్వర్యంలో ఇల్లెందు క్రాస్‌రోడ్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఈ క్రమంలో గ్లామర్ బైక్‌పై ఒక వ్యకినత బ్యాగ్‌తో రావడం గమనించిన సిబ్బంది ఆపే ప్రయత్నం చేయగా అతను పాల్వంచ నుంచి ఇల్లెందు వైపునకు అతివేగంగా వెళ్తున్న క్రమంలో సిబ్బంది వెంబడించి అతన్ని ఆపగా సదరు వ్యకినత బైక్ వదిలి పారిపోయాడు. ఆ వాహనంపై ఒక బ్యాగ్‌లో రెండు ప్యాకెట్లు సుమారు రూ.3 కేజీల నిషేదిత గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అతన్ని వెదకకగా ఆచూకీ లభ్యం కాలేదు. 3 కేజీల గంజాయితో పాటు బైక్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అదే విధంగా పాల్వంచ వైపు నుంచి ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వెళ్తుండగా వారిని ఆపి తనిఖీ చేయగా వారి వద్ద 2 కేజీల నిషేదిత గంజాయి ప్యాకెట్లు లభించాయి. వారిని అరెస్టు చేసి బైక్‌ను సీజ్ చేశారు. అరెస్టు అయిన వారిలో వరంగల్‌కు చెందిన ముప్పిడి కౌశిక్, కోలె రాహుల్, పరారీలో ఉన్న వ్యక్తి వివరాలు ఇంకా లభించలేదన్నారు.



# ఆకర్షణీయమైన కలర్స్‌తో బతుకమ్మ చీరలు పంపిణీ

ఆళ్లపల్లి:ప్రభాతవార్త



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలు దసరా కానుకగా ఆడబిడ్డలకు సోమవారం మండలకేంద్రం రైతువేదికలోఎంపీపి కొంద్రు మంజుభార్గవి చేతుల మీదుగా బతుకమ్మ చీరలు పంపీణి చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో బతుకమ్మ పండుగా ఆడబిడ్డల పండుగని ప్రతి గ్రామగ్రామానా మహిళలు జరుపుకునే గొప్పపండుగని వారన్నారు. సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా మహిళలలు జరుపుకునే బతుకమ్మ పండుగకు చీరలు పంపిణీ చేస్తున్నారని అన్నారు. ప్రతి పంచాయితీలో చీరలు మహాళలందరికి పంపిణీ చేయడం జరుగుతుందని వారన్నారు అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారుఈకార్యక్రమంలో తసీల్దార్ వీంభద్రం డీటి అనుష,వైస్ఎంపీపి రేసుఎల్లయ్య,ఆర్ఐలు బుల్లిబాబు,రామయ్య,బీఆర్ఎస్ నాయుకులు ఎండీ ఖయ్యుం,ప్రవీణ్ తదితరులు పాల్గోన్నారు.




# కాంగ్రెస్ వస్తే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తాం

## - టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ

చుంచుపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త: తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ప్రజల కోసం ఆరు గ్యారెంటీ, సంక్షేమ పథకాలను ప్రవేశపెటాట్రని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీ సంక్షేమ పథకాలను ఖచ్చితంగా అమలు చేస్తామని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. మండలంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో చుంచుపల్లి మండల అధ్యక్షుడు ఆంతోటి పాల్ ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలకు ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు. బీఆర్ఎస్ పార్టీ ఇంటికి వెళ్లడం ఖాయమని, వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రాయల శాంతయ్య, పల్లపు వెంకటేశ్వర్లు, శనగ లక్ష్మణ్, మహ్మద్ ఫక్రుద్దీన్, గులాం మతిన్, చారీ, జరీనా, కోటేష్ నాయక్, సుబ్బారెడ్డి, ఫైజుద్దీన్, ఆంతోటి రాజు, రఘునాథ్, నాగరాజు, కొలిపాక సత్యనారాయణ, గుంటి రాంచందర్, సీతారాములు, రాధ, పద్మ, రమణ, కనకమ్మ, మంగులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహారం

లక్ష్మీదేవిపల్లి, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:



మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్ కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. శ్రీనగర్ పంచాయతీ ఎంపీటీసీ, జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షురాలు కొల్లు పద్మ పాల్గొని విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్ వడ్డించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఆమె అల్పాహారం చేశారు.

## ప్రభుత్వ స్థలంలో తప్పుడు ధృవపత్రాలతో పట్టాకు

# ధరఖాస్తు చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

## - బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్



కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలంలో తప్పుడు ధృవపత్రాలతో పట్టాకు ధరఖాస్తు చేసుకున్న బీజేపీ పట్టణ అధ్యక్షుడు కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. పార్టీ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణ ప్రజలకు యాజమాన్య హక్కు కోసం ప్రవేశపెట్టిన జీవో 76ను రాజకీయ పార్టీల నాయకులు దుర్వినియోగం చేస్తున్నారని, పట్టణంలోని గంగాబిషన్ బసేత్తిలో ఉన్న ప్రభుత్వ రైతువేదిక స్థలంలో తప్పుడు ధృవపత్రాలతో ఇంటి పట్టాకు ధరఖాస్తు చేసుకున్న లక్ష్మణ్ అగర్వాల్ కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు. లక్ష్మణ్ అగర్వాల్ కొనుగోలు చేశానని చెప్తున్న స్థలం ప్రభుత్వ స్థలమని, సదరు స్థలాన్ని బొంతు శివయ్య తనకు ఉన్న భూమిని అతని కుమార్తెలకు వీలునామా ద్వారా మట్టపర్తి సుబ్బాయమ్మకు 305 గజాలు, మట్టపర్తి భారతమ్మకు 1023 గజాలు, గుత్తుల ఆంధ్రమ్మకు 710 గజాలు వీలునామా ద్వారా ఇస్తే గుత్తుల ఆంధ్రమ్మ వద్ద 2300 గంజాలు కొనుగోలు చేసినట్లు, మట్టపర్తి భారతమ్మ, రావి రాజ్యలక్ష్మికి అమ్మితే రాజ్యలక్ష్మి వద్ద లక్ష్మణ్ అగర్వాల్ 2000 గజాలు కొన్నట్లు తప్పుడు ధృవపత్రాలు సృష్టించి ఇటీవల రాఖీ అగర్వాల్ పేరుతో 900 గజాలు, మల్లూరి సతీష్ పేరుతో 910 గజాలు, చీమల శ్రీనివాస్ పేరుతో 915 గజాలు, ఎండీ యాకూబ్‌పాషా పేరుతో 890 గజాలు, మనోజ్ అగర్వాల్ పేరుతో 900 గజాలు, భావన అగర్వాల్ పేరుతో 400 గజాలు, ముఖేష్ అగర్వాల్ పేరుతో 400 గజాలు, తాడికల కరుణాకర్ పేరుతో 400 గజాలకు మొత్తం 5715 గజాలకు రైతువేదిక స్థలాన్ని పట్టాకు ధరఖాస్తు చేసుకున్న లక్ష్మణ్ అగర్వాల్ అతని కుటుంబ సభ్యులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని అన్నారు. లేనియెడల బీఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్‌రావు, నాగుల రవికుమార్, వినయ్, నాని తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

## - ఐసీడీఎస్ ఆర్‌జేడీ ఝాన్సీలక్ష్మీబాయి

చంద్రుగొండ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త: అంగన్‌వాడీ కేంద్రాల నిర్వహనపై ప్రత్యేక దృష్టి సారించాలని స్త్రీ శిశు సంక్షేమశాఖ రీజినల్ డైరెక్టర్ ఝాన్సీలక్ష్మీబాయి అన్నారుర. మండలంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని సోమవారం ఆమె సందర్శించారు. గర్భిణీలు, చిన్న పిల్లల తల్లులు, బాలింతల వివరాలు అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించారు. పౌష్టికాహారం అందుతున్న తీరుతెన్నులపై ఆరా తీశారు. ఈ సందర్భంగా సీడీపీవో నిర్మలాజ్యోతి, సూపర్‌వైజర్లు శకుంతల, రాణి సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికలు పకడ్బందీగా జరిగేలా చర్యలు చేపట్టాలి

**పోలీస్ కమిషనర్‌తో కలిసి నిర్వహించిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్**





**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త ః** స్వేచ్ఛ, న్యాయమైన ఎన్నికలు జరిగేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వీపీ గౌతమ్ సోమవారం పేర్కొన్నారు. నూతన కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్ వారియర్‌తో కలిసి ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఎంసిసి, ఎస్ఎస్టీ, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ఎన్నికల షెడ్యూల్ విడుదల ప్రకటించినందున సోమవారం మధ్యాహ్నం నుండి ఎన్నికల ప్రక్రియ ముగియు తేది డిసెంబర్ 5వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఫ్లయింగ్ స్క్వాడ్‌లను వెంటనే క్రియాశీలం చేయాలన్నారు. ఓటర్లను భయభ్రాంతులకు, ప్రలోభాలకు గురిచేయటం, డబ్బు విచ్చలవిడిగా పంచడం చేయకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నగదు కదలికలపై గట్టి నిఘా పెట్టాలన్నారు. సి విజిల్ యాప్‌పై విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు. స్టార్ క్యాంపెనర్ వాహనాన్ని తనిఖీ చేయాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి సత్యప్రసాద్, డి మధుసూదన్ నాయక్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్‌సింగ్, అదనపు డీసీపీ ప్రసాద్‌రావు, ఆర్డీవోలు, ఏసీపీలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టరేట్‌లో గ్రీవెన్స్‌డే

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** సోమవారం ఐడీవోసీ సమావేశ మందిరంలో డీఆర్వో రవీంద్రనాథ్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వినతులు పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజావాణి ఫిర్యాదులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్**



**ఖమ్మం, అక్టోబర్ 9, ప్రభాతవార్త ః** గ్రీవెన్స్‌డేలో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి మధుసూదన్ నాయక్ సోమవారం జిల్లా అధికారులకు సూచించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి పలు సమస్యలకు సంబందించిన ధరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖాధికారులకు తగు చర్యలకై సూచించారు. కొణిజర్ల మండలం లాలాపురం గ్రామంకు చెందిన కొమ్ము భద్రయ్య తాను 2వ విడత దళితబంధు పథకంకు ధరఖాస్తు చేసుకోవడం జరిగిందని, తన పేరు లిస్టులో నమోదు కాలేదని, తాను వికలాంగుడనని, తనకు దళితబంధు మంజూరు చేయాలని సమర్పించిన ధరఖాస్తును... చింతకాని మండలం తిమ్మినేనిపాలెంకు చెందిన నూరెపల్లి ప్రమీల తాను గత 43సంవత్సరాలుగా తన కుటుంబం జీవనం సాగిస్తున్నామని తన భర్త 2012లో మరణించారని, తనకు దళితబంధు పథకం మంజూరు చేయాలని సమర్పించిన ధరఖాస్తును పరిశీలించి తగు చర్యలు నిమిత్తం ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌కు సూచించారు. ఈ గ్రీవెన్స్‌డేలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి విజయనిర్మల, ఉద్యానవన శాఖాధికారి అనసూయ, కలెక్టరేట్ పరిపాలనాధికారి అరుణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువు ముందు సింగారం సమస్యలు పరిష్కరించాలి

**-భద్రాచలం ఐటీడీఏ పీవోకు సమస్య వివరించిన మాజీ ఎమ్మెల్యే పాయం**

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 ః**



బీటీపీఎస్ రైల్వే లైన్, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల చెరువు ముందు సింగారం గ్రామస్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం భద్రాచలం ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లి చెరువు ముందు సింగారం గ్రామ ప్రజల సమస్యలు, ఇబ్బందులు వివరించినట్లు తెలిపారు. బీటీపీఎస్ రైల్వే లైన్, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల విపరీతమైన దుమ్ము, దూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, చుట్టూ బీటీపీఎస్ రైల్వే ట్రాక్ లైన్ కారణంగా నివాసయోగ్యం కరువైందని గ్రామంలో సగం ఇళ్లకు బీటీపీఎస్ ప్యాకేజీ అందుకున్నారని మరో 25 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఐటీడీఏ పీవోను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, కారం సూరయ్య, పాల్వంచ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఎడవల్లికే క్యాడర్ మద్దతు

**- పార్టీ గెలవాలంటే ఎడవల్లికి కన్ఫామ్ చేయాలంటున్న కార్యకర్తలు**

**- గెలుపు గుర్రాలకే అవకాశం**



**కొత్తగూడెం, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:** బీసీ సామాజిక వర్గానికి చెందిన ఎడవల్లి కృష్ణ ఈసారి జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం నియోజకవర్గం టిక్కెట్ కన్ఫామ్ చేస్తే ఖచ్చితంగా పార్టీకి పూర్వ వైభవం దక్కుతుందని కార్యకర్తలు భావిస్తున్నారు. ఖచ్చితంగా ఎడవల్లి కృష్ణకే పార్టీ టిక్కెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. పార్టీ కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఎడవల్లి కృష్ణ తోనే కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, మరెవరికీ ఇచ్చినా కానీ ఖచ్చితంగా ఓటమి చవిచూడాల్సిందేనంటూ చెప్పకనే చెప్తున్నారు. ఎందుకంటే ఎడవల్లి కృష్ణ స్థానికుడు, పార్టీలో చోటామోటా నాయకులు ఇలా అందరినీ కలుపుకొని పోయే మృదు స్వభావి... 45 వేల సభ్యత్వాలు చేసి పార్టీ అధిష్టానానికి అందించిన వ్యక్తి, పార్టీని నియోజకవర్గంలో పటిష్టం చేసిన ఎడవల్లి ఉంటేనే పార్టీ గెలుపు ఖాయమంటూ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు చెప్తున్నారు. ఎడవల్లి లేకపోతే పార్టీ ఉండదని, పార్టీకి గడ్డుకాలం వచ్చినప్పుడు రాని వారంతా ఇప్పుడు పార్టీ మరలా జోరందుకోవడంతో పార్టీలోకి చేరుతున్న వారు, పార్టీ టిక్కెట్ కోసం పాకులాడే వారిని నమ్మవద్దనికార్యకర్తలు, నాయకులు అధిష్టానానికి విన్నవిస్తున్నారు.

**- పార్టీ గెలవాలంటే ఎడవల్లికి కన్ఫామ్ చేయాలంటున్న కార్యకర్తలు**

ఇటీవల అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై కార్యకర్తలు, నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బడుగు బలహీన వర్గాలే పునాదులుగా ఎదిగిన కాంగ్రెస్ పార్టీ నేల విడిచి సాము చేస్తోంది.. రిజర్వుడ్ స్థానాల పుణ్యమా అని గిరిజన, దళితులకు న్యాయం జరుగుతుండగా బడుగు బలహీన వర్గాలకు మాత్రం ఆ పార్టీలో సముచిత స్థానం లేకుండా పోతోంది... ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది స్థానాల్లో అభ్యర్థుల గెలుపు ఓటములను నిర్దేశించగల బీసీలకు ఈ ఎన్నికల్లో ఒక్కస్థానం కూడా కేటాయించే అవకాశం లేనట్లుగా సంకేతాలిస్తున్న నేపథ్యంలో పార్టీ తీరుపై బడుగులు భగ్గుమంటున్నారు... కొత్తగూడెంలో ప్రతీ ఎన్నికల్లో బీసీలకు పెద్దపీట వేసే కాంగ్రెస్ ఈ ఎన్నికల్లో మాత్రం వలస నేతల పేర్లు పరిశీలిస్తున్నట్లు తెలియడంతో కార్యకర్తలు, నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు. పార్టీ కోసం పనిచేసిన, చేస్తున్న, తన భుజాలపై పార్టీని మోస్తున్న ఎడవల్లి కృష్ణకే కొత్తగూడెం టిక్కెట్ కన్ఫామ్ చేయాలని, పార్టీ గెలవాలంటే ఎడవల్లితోనే సాధ్యమని, అతని వెంట మేమంతా ఉన్నామంటూ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు చెప్తున్నారు. గతంలో గెలుపు అంచుల వరకు వెళ్లిన ఎడవల్లి స్థానికంగా ప్రజల్లో గట్టి పట్టు కలిగి ఉన్న విషయాన్ని ఏ ఒక్కరూ కొట్టివేయలేరు. అయితే బీసీ అభ్యర్థులకే టిక్కెట్ కేటాయించదమనేది కాంగ్రెస్‌లో గత రెండున్నర దశాబ్దాలుగా ఆనవాయితీగా వస్తుండగా ఈఎన్నికల్లో మాత్రం బీసీ అభ్యర్థి స్థానంలో అగ్రవర్ణాలక చెందిన అభ్యర్థులను రంగంలోకి దింపేలా అధిష్టానం సదరు నేతలకు ఇప్పటికే సంకేతాల్విడంతో కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. బీసీ అభ్యర్థిగా ఎడవల్లి కృష్ణకు తప్ప మరెవరి పేరు కూడా నామినేట్ చేయవద్దని, ఎడవల్లికి టిక్కెట్ కేటాయించకుండా కాంగ్రెస్ పెద్దలు బీసీయేతర నేతలను తమపై రుద్దితే బడుగులంతా సంఘటితంగా తమ సత్తా ఏమిటో చూపేలా కూడా చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

## తాళ్ళూరి పంచాక్షరయ్యను మర్యాదపూర్వకంగా కలిసిన సెంట్రల్ బ్యాంకు సీఈవో



**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :** సెంట్రల్ బ్యాంక్ సీఈఓ వీరబాబు సోమవారం బూర్గంపహాడ్ మండలం ఇరవెండి గ్రామనివాసి తాళ్ళూరి ట్రస్ట్ చైర్మన్ తాళ్లూరి పంచాక్షరయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పంచాక్షరయ్య చేస్తున్నటువంటి 200ఎకరాల వ్యవసాయం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ బూర్గంపహాడ్ బిక్కసాని శ్రీనివాసరావు బ్యాంక్ ఏజీఎం పాల్గొన్నారు.

# కుల వృత్తులకు ప్రభుత్వం ప్రోత్సాహం

**-మణుగూరులో బీసీలకు ఆర్థిక సహాయం చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ రేగా**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :**
కుల వృత్తులకు పూర్వ వైభవం తీసుకురావాలనేదే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయం అని అన్ని కుల వృత్తులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎసన పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు మండల కేంద్రంలో గిరిజన భవన్ నందు బీసీ కుల వృత్తుల వారికి ప్రభుత్వం ఆర్థిక సహాయం చెక్కులు 200 మంది లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో 200 మంది లబ్ధిదారులకు లక్షల రూపాయల చొప్పున రూ.2 కోట్లు విలువగల చెక్కులు అందజేశామన్నారు. అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి చెందాలనేదే సీఎం కేసీఆర్ ఆలోచన అని అన్నారు. కుల వృత్తులను ఆర్థికంగా ఆదుకోవడానికి ఆర్థిక సహాయం లక్ష రూపాయలు లబ్ధిచేయడం జరుగుతుందన్నారు. నిరంతరంగా ఈ ఆర్థిక సహాయం ప్రక్రియ బీసీ కుల వృత్తుల వారికి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని మండలాల అధికారులు ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దరఖాస్తులను, ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తాం

**-ఏపీవో డేవిడ్‌రాజ్**

**భద్రాచలం, ప్రభాతవార్త :**

భద్రాచలం పట్టణంలోని ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం ప్రాజెక్ట్ అధికారి ప్రతీక్ జైన్ ఆదేశాల మేరకు ఐటీడీఏ సమావేశం మందిరంలో ఏపీఓ జనరల్ డేవిడ్‌రాజు ట్రైబల్ వెల్ఫేర్ అధికారిని మణెమ్మ ట్రైబల్ వెల్ఫేర్ ఇఈ తానాజీ ఎవో భీమ్‌తో కలిసి గిరిజన దర్బార్‌లో వివిధ ఆదివాసి గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. తన పరిధిలో ఉన్నవి వెంటనే పరిష్కరించి మిగతా వాటిని సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేయాలని అన్నారు. సోమవారం వచ్చిన అర్జీలలో పోడు భూముల సమస్యలు రైతుబంధు రుణాలు పోడు భూములకు సంబంధించిన పట్టాలు గురుకులలో ప్రవేశం కొరకు అర్జీలు సమర్పించుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్‌లో సమర్పించిన దరఖాస్తుతన్నీ క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు తెలియజేసి తప్పనిసరిగా దరఖాస్తుదారునికి సంక్షేమ పథకాలు మరియు వారి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మణెమ్మ, ట్రైబల్ వెల్ఫేర్ ఇఈ తానాజీ, ఏఓభీమ్ ఎస్ఓ సురేష్ బాబు, ఏపీఓ పవర్ మునీర్ పాషా మేనేజర్ ఆదినారాయణ, ఏసీఎంఓ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

## డిస్మిస్ సింగరేణి ఉద్యోగులకు తిరిగి అవకాశం

**-మణుగూరు ఏరియా జీఎం డి.రాంచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :**
సింగరేణి సంస్థలో పని చేస్తూ 2019 జనవరి 1 నుండి 2022 డిసెంబర్ 31వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరై డిస్మిస్ అయిన సింగరేణి ఉద్యోగులకు తిరిగి ఉద్యోగ నియామకం కోసం అవకాశం కల్పిస్తున్నట్లు మణుగూరు ఏరియా జీఎం డి.రామచందర్ అన్నారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. నియమ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారిని హైపవర్ కమిటీ నిర్వహించే రివ్యూ కొరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకుని బదిలీ వర్కర్స్ క్యాటగిరి-1 నియామకం పొందుటకు అభ్యర్థులు యాజమాన్యం ప్రకటించిన నియమ నిబంధనలకు లోబడి ఉండాలన్నారు. అనధికారికంగా గైర్హాజరుతో తొలగించిన బడిన అభ్యర్థులు 2023 ఏప్రిల్ 1 నాటికి 46 సంవత్సరాలు అంతకంటే తక్కువ వయస్సు కలిగి ఉండాలన్నారు. డిస్మిస్ అయిన కాలానికి ముందు 5 సంవత్సరాల్లో ఏదైనా రెండు సంవత్సరాలు కనీసం 100 మస్టర్ కలిగి ఉండాలన్నారు. బడిలీ వర్కర్స్(యూజీ) క్యాటగిరి-1 తిరిగి నియామకం కోసం తగిన మెడికల్ ఫిట్‌నెస్ కలిగి ఉండాలన్నారు. ఈ నెల 31లోగా ఆయా గని మేనేజర్, ఏజెంట్ ఉన్నతాధికారులకు ధరఖాస్తులు సమర్పించి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## కమ్యూనికేషన్ స్కిల్స్‌పై అవగాహన సదస్సు




**ఖమ్మం విద్యా విభాగం,అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని ఎస్‌బిఐటీ ఇంజనీరింగ్ కళాశాలలో టాస్క్ వారి ఆధ్వర్యంలో కమ్యూనికేషన్ స్కిల్స్ మీద వర్క్ షాప్ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ... ఇంటర్వ్యూ, స్కిల్స్ విద్యార్థుల యొక్క ఉద్యోగ ఎంపిక ప్రక్రియలో అత్యంత కీలకమైనదని, విద్యార్థుల దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించుకోవటం ద్వారా ఎక్కువ ఉద్యోగాలు సాదించవచ్చని విద్యార్థులకు సూచించారు. అనంతరం ఎస్‌బిఐటీలో అత్యంత ప్లెస్‌మెంట్స్ ధ్యేయంగా వివిధ రకాల ట్రైనింగ్ ప్రోగ్రామ్స్, రెగ్యులర్‌గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ బి అంటోని డిసౌజ ఈ ప్రోగ్రామంలో భాగంగా బాడీ ల్యాంగేజ్, పాజిటీవ్ థింకింగ్, రెసుమె బిల్డింగ్, హెచ్‌ఆర్ ప్రతినిధులతో సంభాషణ, స్వీయ పరిచయం, ఇంటర్వ్యూ స్కిల్స్ మొదలగు వాటిపై విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాంఎడంట్ డా॥ జి ధాత్రి, ప్రిన్సిపల్ డా।7 జి రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపల్ డా॥ అమిత్ బంధాజ్, ఎకాడమిక్ డైరెక్టర్స్ గంధం శ్రీనివాసరావు, డా॥ ఎవివి శివప్రసాద్, జి ప్రవీణ్‌కుమార్, డా॥ జె రవీంద్రబాబు, డా॥ ఎన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

**ఐటిడిఏ కార్యాలయం ముందు టీఏజీఎస్ ధర్నా**

**భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త :**
భద్రాచలం పట్టణంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండలం, ములకలపల్లి మండలం, దమ్మపేట మండలాలకు చెందిన ఆదివాసీలు తరతరాలకు సాగు చేస్తున్న ఇంతవరకు పట్టాలు ఇవ్వలేదని టీజేజీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య సంబంధిత ఐటీడీఏ ముందు ధర్నా చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సున్నం గంగ, కొండపల్లి శ్రీధర్, మర్మం చంద్రయ్య, బి. రమేష్, ముదిగొండ రాంబాబు, యాస నరేష్, కాకా రమేష్, సోంది నరసింహారావు, గౌరి నాగేశ్వరరావు, పాయం ధర్మయ్య, చంద్రకళ, కనకమ్మ, రామమ్మ, శ్రీదేవి పాల్గొన్నారు.






## మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ

**ఖమ్మం విద్యా విభాగం,అక్టోబర్ 9, ప్రభాతవార్త :**
ఖమ్మం నగరంలోని బల్లెపల్లి సమీపంలో ఉన్న శాంతికేతన్ మానసిక వికలాంగుల ఆశ్రమంలో సోమవారం బాలు చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ చెరుకుపల్లి బాలు ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు మానవత్వంతో అడుగు ముందుకేసి మనకున్న ఆర్థిక సంపదలో సేవ చేయడం ఎంతో సంతృప్తిని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు కుక్కల ప్రవల్లిక, పంది వేణు, కె సైదులు, పడిశాల వీరస్వామి, కె కాశయ్య, గట్టికొండ చుక్కయ్య, ఏపూరి తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన శ్రీకళ

**ఖమ్మం విద్యావిభాగం, అక్టోబర్ 9, ప్రభాతవార్త :**



ఖమ్మంలోని త్రివేణి స్కూల్‌లో ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్దాయికి సెలక్షన్స్ సోమవారం ముగిసాయి. ఈ పోటీల్లో అండర్ 15విభాగంలో నేలకొండపల్లికి చెందని జంగం శ్రీకళ మొదటి స్దానాన్ని కైవసం చేసుకోగా, పి సుధాశ్రీ 2వ స్దానాన్ని దక్కించుకున్నారు. 3,4వ స్దానంలో పల్లవి, వర్షితలు ఎంపికైయ్యారు. బాలికల విభాగంలో ఖమ్మం జిల్లాకి ఎంపికైయ్యారు. అండర్ 15 బాలుర విభాగంలో త్రివేణి స్కూల్‌కు చెందిన శరత్, 2వ స్దానంలో లోకేష్ త్రివేణి స్కూల్ 3వ స్దానంలో విఘ్నేష్, 4వ స్దానంలో గౌతమ్ కృష్ణలు ఎంపికైయ్యారు. భద్రాద్రి కొత్త గూడెం జిల్లా ఖమ్మం జిల్లా చెస్ అసోసియేషన్ కార్యదర్శి జ్యోత్స్న తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలలో డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ పాలరాజేంద్రప్రసాద్, ఇంటర్నేషనల్ రైటింగ్ ప్లేయర్ సిహెచ్ గోపికృష్ణ, చార్లెస్, ముస్తాఫా, సందీప్, ఉపాద్యాయ బృందం పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించిన కార్పొరేటర్‌లు

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:**



సోమవారం ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలోని జమ్మిబండ బజార్‌లోని జ్యోతి బాలమందిర్ స్కూల్ ఆవరణలో 40, 41వ డివిజన్‌ల కార్పొరేటర్‌లు కర్నాటి కృష్ణ, దాదూ అమృతమ్మల ఆధ్వర్యంలో బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాలలో భాగంగా, పేదింటి ఆడబిడ్డల కోసం బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తుందని, గత కొన్ని సంవత్సరాలుగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బతుకమ్మ చీరలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర దీపిక మల్లిక, రేషన్ షాప్స్ డిలర్స్ గోళ్ళ మురళీ, లాల్ జాన్ పాషా, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# దళితులను విస్మరించిన ప్రభుత్వవిప్ రేగా

**-ఎన్నికల వేళ ఇతరకులాలలకు తాయిలాలు**

**-అంబేద్కర్‌భవన్ కోసం యేండ్లతరబడి నిరీక్షణ**

*అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.*

యేండ్లతరబడి సమాజంలో అణగారిన వర్గాలైన దళితులు ప్రభుత్వాల వైఖరితో మోసపోతూనే వున్నారని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గద్దల నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 15యేండ్లుగా మండలంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం దళితసంఘాల నాయకులు ఎంతమంది ప్రజాప్రతినిధులను, అధికారులను కలిసినా ప్రయోజనం శూన్యమని ,ప్రభుత్వవిప్ రేగాకు పలుమార్లు విన్నవించినప్ప టికీ



ఎన్నికల స్టంట్‌లో భాగంగా దళితబంధు అంటూ అర్హులైన లబ్దిదారులను కాదని, బీఆర్ఎస్ పార్టీ నాయకులకే దళితబంధు అందజేశారని, మండలంలో దళితులకు తప్ప అన్నికులాల ఆత్మగౌరవ భవనాలు నిర్మించేందుకు స్వయంగా రేగా శంకుస్థాపనలు చేశారని అన్నారు.ఇప్పటికైనా మండల దళితులంతా అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకోసం ఐక్యం కావాలని కోరారు.

## అంతర్గత రోడ్లు అధ్వానం

**-మణుగూరు ఏరియా**

**ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా కాలనీల్లో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయని ఏరియా ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. ఆయన సోమవారం కాలనీల్లో పర్యటించి అంతర్గత రోడ్లు, క్వార్టర్స్ పరిశీలించారు. ఆర్టీనరీ-డీ క్వార్టర్స్‌లో వృక్షాలు భారీగా పెరిగాయని, విద్యుత్ లైన్ పైననే కొమ్ములు ఉన్నాయని అన్నారు. వృక్షాలు గాలిదుమారానికి క్వార్టర్స్ పై కూలిపోయే అవకాశం ఉందన్నారు. యాజమాన్యం వెంటనే వృక్షాలు తొలగించాలన్నారు. కొత్తగా టాయిలెట్స్ బయట నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు రాంనర్సయ్య, ఆవుల నాగరాజు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభ ప్రచార పోస్టర్ ఆవిష్కరణ

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*



ఈ నెల 12న అశ్వాపురంలో జరిగే భద్రాచలం డివిజన్ ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యు) ప్రథమ మహా సభ పోస్టర్ సోమవారం మణుగూరులో ఆవిష్కరించారు. సున్నం భూ లక్ష్మీ, రాధ, లక్ష్మీ, సంధ్య, రూపారాణి, కనకయ్య, సుజాత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం గ్రామ పంచాయితీ కార్యాలయంలో సోమవారం తహసీల్దార్ ఏ నరేష్,స్థానిక సర్పంచ్ ఊకె రామనాథంతో కలిసి మహిళలకు బతుకమ్మ చీరలు అందజేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ శైలజ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక సీఎం కేసీఆర్ మహిళలకు అత్యంత గౌరవాన్ని ఇస్తూ ప్రతి ఏటఆడపడుచులకు బతుకమ్మకానుక అందిస్తున్నారు.గతంలో ఏ ప్రభుత్వం చీరలు ఇవ్వలేదని,ఇవే కాకుండా ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో రావుల రవి,రేగా దివ్య ఆర్ఐలు షేక్ హుస్సేన్,రాజు తదితరులు పాల్గొన్నారు.



## గొందిగూడెంలో గడపగడపకు కాంగ్రెస్

*అశ్వాపురం,అక్టోబర్09,ప్రభాతవార్త.*



కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య బూర్గంపాడు మాజీ జెడ్పీటీసీ బట్టా విజయ్‌గాంధీ ఆధ్వర్యంలో సోమవారం గొందిగూడెం పంచాయతీలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామప్రజలకు పార్టీ డిక్లేర్‌చేసిన ఆరు పథకాలను వివరిస్తూ గడపగడపకు తిరిగారు.ఈ సందర్భంగా గ్రామప్రజలు కాంగ్రెస్ నాయకులకు నీరాజనాలు పలికారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓట్లకోసం దళిత,బీసీ బంధుల పేరుతో కేసీఆర్ ప్రజాధనాన్ని బీఆర్ఎస్ నాయకులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్ ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేయరని అన్నారు. పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, గొందిగూడెం మాజీ సర్పంచ్ కాకా రాములు,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెరువు ముందు సింగారం సమస్యలు పరిష్కరించాలి

**-భద్రాచలం ఐటీడీఏ పీవోకు సమస్య వివరించిన మాజీ ఎమ్మెల్యే పాయం**

*మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 9 :*



బీటీపీఎస్ రైల్వే లైన్, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల చెరువు ముందు సింగారం గ్రామస్తులు అనేక సమస్యలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం భద్రాచలం ఐటీడీఏ పీవో దృష్టికి తీసుకెళ్లి చెరువు ముందు సింగారం గ్రామ ప్రజల సమస్యలు, ఇబ్బందులు వివరించినట్లు తెలిపారు. బీటీపీఎస్ రైల్వే లైన్, సింగరేణి ఓపెన్ కాస్ట్ వల్ల విపరీతమైన దుమ్ము, దూళితో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, చుట్టూ బీటీపీఎస్ రైల్వే ట్రాక్ లైన్ కారణంగా నివాసయోగ్యం కరువైందని గ్రామంలో సగం ఇళ్లకు బీటీపీఎస్ ప్యాకేజీ అందుకున్నారని మరో 25 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ ఇచ్చి గ్రామస్తులకు న్యాయం చేయాలని ఐటీడీఏ పీవోను కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గోరంట్ల కనకయ్య, పాల్వంచ రాములు, కారం సూరయ్య, పాల్వంచ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## దళారులను నమ్మి మోసపోవద్దు : బ్యాంకు మేనేజర్

*ములకలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:*



ఖాతాదారులు, రైతులు బ్యాంకులకు వచ్చేసమయంలో, రుణాలు పొందే సమయంలో, డబ్బులు విత్‌డ్రా చేసుకునే సమయంలో దళారులను నమ్మి పోసపోవద్దని ములకలపల్లి ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ బానోతు రాజేంద్రనాయక్ సూచించారు. సోమవారం బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ బ్యాంకుల్లో కొందరు దళారులు ప్రమేయంతో రైతులకు రుణాలు ఇస్తున్నట్లు ఆరోపణలు రావడంతో ఈ మేరకు ఆయన ఆ ఆరోపణలను ఖండించారు. రైతులు,ఖాతాదారులు రుణాలు పొందే సమయంలో బ్యాంకు వద్ద మాకు తెలియకుండానే దళారులు పొంచి ఉంటారని, వారు అమాయక రైతులను, ఖాతాదారులను మోసం చేసేందుకు రుణాలు ఇప్పిస్తామని, మేము అధికారులతో మాట్లాడతామని నమ్మించి మోసం చేస్తారని, అలాంటి వారిని నమ్మకుండా నేరుగా మేనేజర్‌ను కానీ, బ్యాంకు సిబ్బందిని కానీ సంప్రదించాలని తెలిపారు. దళారులు ఉన్నట్లు మా దృష్టికి వస్తే వారిపై పోలీసుకేసులు పెడతామని హెచ్చరించారు.

## పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలపై సమావేశం

*ములకలపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త :*



ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల తేదీ ప్రకటించడంతో అధికారులు అలెర్ట్ అయ్యారు. ఇందులో భాగంగా సోమవారం తహశీల్దార్ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారి రామం మండలంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మండలంలో ఎన్నికల బూత్‌లలో సౌకర్యాలపై ఆరాతీశారు. తహశీల్దార్ పుల్లారావు, ఆర్ఐలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం

*కొత్తగూడెం మున్సిపాలిటీ, అక్టోబర్ 9 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అధ్యక్షతన పురపాలక సంఘం సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. హరితహారంలో భాగంగా మొక్కలకు నీరు పోసే ట్రాక్టర్ల ఎంగేజ్ కోసం రూ.5 లక్షలు, రామవరం ఎన్‌హెచ్ హైవే జంక్షన్‌లో ఫ్లాంట్‌పాం, సివిల్ వర్కుల కోసం రూ.99 వేలు, శిల్పం, ఫౌంటేన్ పరికరాలు, నాజిల్ ఏర్పాటుకు రూ.99 వేలు, ఫౌంటేన్ కోసం రూ.99 వేలు, ఎల్ఈడీ లైట్ల కోసం రూ.99 వేలు, కొత్తగూడెంలోని అన్ని వార్డుల్లో వీధి లైట్ల కోసం రూ.3.96 లక్షలు చెల్లించేందుకు పరిపాలన ఆమోదం మంజూరు చేశారు. ఇలా అన్ని పనులకు పరిపాలన అనుమతులు పొందారు. వైస్ చైర్మన్ దామోదర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ మెంబర్లు, అధికారులు పాల్గొన్నారు.

## జేకే కాలనీలో స్వచ్ఛతా: జీఎం

ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్09, ప్రభాతవార్త:

జేకే కాలనీ సివిల్ నందు 3.0 స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఇల్లందు ఏరియా జీఎం జాన్ ఆనంద్ ప్రారంభించారు.సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలోభాగం పరిసర ప్రాంతాల పరిశుభ్రతపై కార్మికులకు, అధికారులకు అవగాహన కలిపించారు.మనం నివసించే ప్రాంతాల్లు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే మనంఆరోగ్యంగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమాన్ని ఈ నెల 1తేది నుంచి నెల చివరి వరకు సింగరేణి వ్యాప్తంగా ఈ స్వచ్ఛతా కార్యమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా ఇల్లందు ఏరియా లో ఈ నెల 15 నుంచి 30 తేది వరకు కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గొనాలన్నారు.జేకేఓసీ ఉద్యోగులు ఉత్పత్తితో పాటు పరిసరాల పరిశుభ్రతలో సైతం ఉండు భాగంలో ఉంటారనారు.గనుల వద్ద ఉన్న స్క్రాప్‌ను తొలగించాలన్నారు.ఈ కార్యక్రమంలోఅధికారులు,శ్రీనివాసు,బొళ్లం వెంకటేశ్వర్లు, మోహన్‌రావు, పూర్ణచందర్‌రావు, శివప్రసాద్, రవికుమార్, చెన్నయ్య,అంజిరెడ్డి. ధనుంజయ్‌రెడ్డి,కార్మిక సంఘ నాయకులు రంగనాథ్,నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.






## పీవైఎల్ సభల వాల్‌పోస్టర్స్ ఆవిష్కరణ



ఇల్లందు,అర్బన్,ఆక్టోబర్09,ప్రభాతవార్త:

ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర ఎనిమిదో మహాసభలకు సందించిన వాల్ పోస్టర్స్‌ను సోమవారం ఎల్లన్న విజ్ఞాన కేంద్రంలో అ సంఘంనాయకులు ఆవిష్కరించారు.ఈసందర్భంగ అసంఘం నాయకులు మాట్లాడుతూ,ఈ నెల 12,13 తేదిలో మహబూబాద్ జిల్లాలో ఈ మహాసభలనునిర్వహించనున్నట్లు తెలిపారు.ఎంతో పోరటాల చరిత్ర కలిగిన పీవైఎల్ భవిష్యత్తులో చేపట్టబోవు కార్యక్రమాల పైన ఉద్యమాలపై చర్చించనున్నట్లుతెలిపారు.ఈ సభలకు నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యాకుబ్‌పావళి,ఆర్ఎస్ బోస్,పూనం కుమార్,వెంకన్న,తదితరులు పాల్గొన్నారు.

# గులాబీ గూటికి మడత..



- రసవత్తరంగా మారనున్న రాజకీయం-మడత చేరికతో భారసకు మరింత బలం
-అసమ్మతి రాజుకుంటున్న వేళ.. చర్చనీయాంశంగా మడత చేరిక

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:

ఇల్లెందులో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయనే చెప్పొచ్చు. అధికార భారసపార్టీలో ఒక వైపు అసమ్మతి తారాస్థాయికి చేరుతున్న వేళ మరో వైపు మడత వెంకట్ గౌడ్ ఎవరూ ఊహించని విధంగా భారస తీర్థం పుచ్చుకోవడంతో తీవ్ర చర్చనీయాంశంగా మారిందనే చెప్పొచ్చు. గడిచిన మున్సిపల్ ఎన్నికల్లో భారసకు వ్యతిరేకంగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప మెజారిటీతో ఓడిపోయిన మడత వెంకట్ గౌడ్ అనంతరం పార్టీ నుంచి సస్పెండ్ అవ్వడం తెలిసిన విషయమే. ఇటీవలే మళ్లీ రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ ప్రజల్లో తలలో నాలుకగా మారి తన బ్రాండ్ ఇమేజ్‌ను నిలబెట్టుకునేందుకు అనేక ప్రయత్నాలను చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల్లో తన దారి ఎటు అని అందరూ ఆలోచిస్తున్న తరుణంలో ఎవ్వరికి అందని రీతిలో మడత ఏకంగా కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరడం చెప్పుకోదగ్గ విషయం. గడిచిన రెండు దశాబ్దాలుగా ఇల్లెందు పట్టణ ప్రజలకు ముఖ్యంగా యువతకు సుపరిచితుడిగా ఉన్న వెంకట్ గౌడ్ ఒక దఫా వైస్ ఛైర్మన్‌గా, భార్య మడత రమావెంకట్ గౌడ్ ఛైర్మన్‌గా చేశారు. ఈ నేపథ్యంలో తిరిగి వెంకట్ గౌడ్ భారసలో చేరడంతో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో మరింత బలం చేకూరనుందనే చెప్పొచ్చు. ఇప్పటికే పురపాలకంలోని అనేక వార్డుల్లో మడత అనుచరులు అభిమానులు గడిచిన రెండునెలలుగా ఆయన చేస్తున్న కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న విషయం తెలిసిందే. కేవలం పట్టణంలోనే కాకుండా నియోజకవర్గం వ్యాప్తంగా మడతకు అనుచరవర్గం ఉందనే చెప్పొచ్చు.

**-చర్చనీయాంశంగా మడత చేరిక..**

ఒక వైపు ఇల్లెందులో భారస అభ్యర్థిని మార్చాలంటూ అసమ్మతి గళం బలంగా వినిపిస్తున్న తరుణంలో మడత వెంకట్‌గౌడ్ లాంటి క్యాడర్ ఉన్న వ్యక్తి పార్టీలో చేరడంతో పట్టణంలోనే కాదు జిల్లా వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఆదివారం సైతం హరిప్రియకు బీ ఫాం ఇవ్వద్దంటూ అధిష్టానానికి గట్టిగానే సంకేతాలు పంపించడం మరో వైపు ఈ నెల 15వ తేదీన రాష్ట్రంలోని బీఆర్ఎస్ అభ్యర్థులతో కేసీఆర్ సమావేశం ఏర్పాటు చేయనుండటం ఆరోజే బీఫాం ఇస్తుండటంతో మడత చేరికతో అసమ్మతి గళాన్ని పరిగణిస్తారా లేక పక్కన పెడతారే అనే విషయం తెలియాల్సి ఉంది.

**-పక్కా హామీతోనేనా చేరికనా.**

ఇప్పటికే పురపాలకంలో సైతం అసమ్మతి సెగ ఉన్న విషయం తెలిసిందే.. మరో వైపు హరిప్రియ అసమ్మతి వర్గానికి సంబంధించి పురపాలక ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కీలక భూమిక పోషిస్తున్న నేపథ్యంలో జనవరిలో అవిశ్వాసం పెట్టి వెంకట్‌గౌడ్‌కు అవకాశం ఇస్తారనే హామీ ఇచ్చినట్లు పట్టణంలో తీవ్ర ప్రచారం జరుగుతుంది. అధిష్టానం చెప్పినప్పటికీ వినకుండా భారస అభ్యర్థికి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న తరుణంలో వెంకట్‌గౌడ్ పక్కా హామీతోనే గులాబీ కండువాకప్పుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు.

## హరిప్రియకు టికెట్ ఇవ్వద్దు :గిరిజన సంఘం




ఇల్లందు,అర్బన్ ఆక్టోబర్08, ప్రభాతవార్త:

నమ్మి ఓట్లు వెసి గెలిపించన మా గిరిజనులనే మోసం చేస్తు ఇబ్బందులు పెట్టిన ఈ ఎమ్మెల్యే హరిప్రియకు బీఫామ్ ఇవ్వదంటు గిరిజన సంఘం నాయకులు బీఆర్ఎస్ అధిష్టానాన్ని,ముఖ్యమంత్రి కేసీఆర్‌కి విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర సమావేశంలో వారుపాల్గొని మాట్లాడుతూ,సునాయసంగ గెలిచే ఈ ఇల్లందు సీటును ఎమ్మెల్యే,ఆమె భర్త సర్వనాశనం చేశారన్నారు.ఎమ్మెల్యే భర్త ఒంటెద్దు పోకడలతో పార్టీనాయకులు దూరమయ్యారన్నారు.అయనకు ఉన్న ఆర్థిదాహంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలు కమిషనుల కోసం అమ్ముకుంటున్నరన్నారు.నియోజవర్గంలో ఉన్న ఓటర్లతో ఎస్టీ లంబాడీల ఓట్లు 60,కోయా సామాజిక వర్గం 40వేలు,ఇతర కులాలకు దాదాపు లక్ష ఓట్లకు పైగాఉన్నాయన్నారు. దీని దృష్య హరిప్రియకు కాకుండా మరే ఇతర లంబాడీ వర్గానికి చెందిన వ్యక్తి బీఫామ్ ఇస్తే తమా గెలిపించుకుంటామని అధిష్టానాన్ని కోరుతున్నారు. ఈ విషయమై అనేక మంది అధిష్టాం దృష్టికి తీసుకొనివెళ్ళుంటం జరిగిందన్నారు.తర్వలో నియోజకవర్గంలోని అసమ్మతి వాదులందరుప్రగతి భవనం వద్దకు వెళ్లి ఇక్కడి పరిస్థితిని వివరించ నున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజల అభిప్రాయానిక వ్యతిరేకంగ నిర్ణయం తీసుకుంటే భారీ మూల్యంతప్పదన్నారు.ఈ సమావేవంలో మాలోత్ శివానాయక్, రవినాయక్, వీరన్న, కిషన్, గోవింద్, శ్రీను,రాంతేజానాయక్,క్రిష్ణ,వీరు,నర్సింగ పాల్గొన్నారు.

## గొర్రెలకు బదులు నగదు పంపిణీ చేయాలి

కొణిజర్ల,అక్టోబర్09,ప్రభాతవార్త:

తెలంగాణలో గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అవకతవకలు జరగకుండా ఉండాలంటే డిడిలు తీసిన ప్రతి లబ్ధిదారుడికి నగదు బదిలీ చేయాలని పొంగులేటి ప్రధాన అనుచరుడు, డిసిసిబి డైరెక్టర్, జిల్లా గొర్రెల పెంపకం దారుల సంఘం అధ్యక్షులు మేకల మల్లిబాబుయాదవ్ డిమాండ్ చేశారు. సింగరాయపాలెంలో జరిగిన దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న యాదవ్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తిరుగు ప్రయాణంలో కురుమయాదవ సంఘం నాయకులు కొణిజర్ల ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో యాదవ్ పాల్గొన్నారు. గొర్రెల సమస్యలపై పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ 2017 జూన్20న గొర్రెల పంపిణీ పథకం ప్రారంభమైందని, దాదాపు 7 సంవత్సరాలు అయినప్పటికీ ఇంతవరకు మొదటి విడత మాసరతమే పూర్తయిందని, రెండో విడతకు రూ.43750లు చొప్పున గత సంవత్సరం క్రితమే అధికారుల ఆదేశాల మేరకు డిడిలు తీసి ఉన్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో 16350 మందికి ఇవ్వాల్సి ఉండగా రెండో విడత పూర్తయ్యే సరికి ఇంకా ఎన్నిక సంవత్సరాలు పడుతుందో తీయడం లేదని, గొర్రెల పంపిణీ కార్యక్రమంలో అధికార పార్టీ నాయకుల అండదండలతో చాలా అవకతవకలు అవినీతి గొర్రెల రీసైక్లింగ్ జరుగుతుందని, అధికారులకు తెలిసినప్పటికీ పట్టించుకోవడం లేదని, దళితబంధు, బిసి బంధు, గృహలక్ష్మి మాదిరిగా అకౌంట్లలో నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. కురుమ యాదవులకు తెలంగాణ ప్రభుత్వం చేసిందని, చాలా తక్కువే అని, కాని ప్రచారం చేసుకోవడం చాల ఎక్కువైందని, కాంగ్రెస్ పార్టీ హయాంలోనే 1993లో గొర్రెల సంఘాల ఏరానపటు చేయడం జరిగిందని , వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో గొర్రెల సంఘాలకు ఫెడరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఫెడరేషన్ ఏర్పాటు చేయలేకపోతే ఇప్పటివరకు మనకు ఎలాంటి నిధులు మంజూరు కాకపోయేవి అని మల్లిబాబు యాదవ్ తెపారు. రాబోయేది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, కురుమ, యాదవుల సంక్షేమానికి అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూనియన్ ప్రధాన కార్యదర్శి గూడె భద్రయ్య, అధ్యక్షులు కొణిజర్ల గ్రామ సంఘం అధ్యక్షులు చింతలపల్లి ఎల్లిబాబు, గ్రామ సంఘం కార్యదర్శి గూడె ముత్తయ్య, తుప్పతి నాగు, కంపసాటి శివ, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి ఎస్టీ కుటుంబాలు



ఇల్లెందు రూరల్, ప్రభాతవార్త:

మండలంలోని మర్రిగూడెంకు చెందిన 30 ఎస్టీ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ ఇల్లెందు నియోజకవర్గ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, డా.శంకర్ నాయక్ వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని గ్రహించిన ప్రజలు పార్టీలో చేరుతున్నారని అన్నారు. ఎన్నో దశాబ్దాలుగా గ్రామంలో చేరుకున్న సమస్యలను పరిష్కరించడంలో పాలుకులు విఫలమయ్యారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రామంలోని సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. మూతి సారమ్మ ఆధ్వర్యంలో ఈ జరిగిన ఈ కార్యక్రమంలో కుంజా లక్ష్మి, మూతి సరస్వతి, శ్రీలత, యశోద, ఇర్ప కుసుమ, సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

మరిపెడ, అక్టోబర్09, ప్రభాతవార్త

డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ఎమ్మెల్యే రెడ్యానాయక్‌తోనే సాధ్యమవుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ గుడిపూడి నవీన్‌రావు అన్నారు. సోమవారం మున్సిపాలిటికేంద్రంలో సుమారు 25కోట్ల సిసి రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపనలు చేశారు. డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధి చెందడానికి రెడ్యానాయక్ ఎనలేని కృషిచేస్తున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతి తండాకు, గ్రామాలకు రోడ్లు వేసిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛైర్‌పర్సన్ సింధూరకుమారి, ఎంపిపి అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, వైస్‌ఛైర్మన్ బుచ్చిరెడ్డి, మాజి ఎంపిపి వెంకన్న, వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళితబంధు, ఉచిత విద్యుత్ హామీలను అమలు చేయాలి

కొణిజర్ల,అక్టోబర్09,ప్రభాతవార్త:

దళితుల హక్కులు, వారి సంక్షేమం కోసం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం గత 25 ఏళ్లుగా పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ తెలిపారు. కెవిపిఎస్ 25వ ఆవిర్భావ వేడుకల వారోత్సవాల సందర్భంగా సోమవారం స్థానిక మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి లింగాల చిన్న దానయ్య అధ్యక్షతన ఆత్మగౌరవం, సమానత్వం కుల నిర్మూలన లక్ష్యాలతో కూడిన కెవిపిఎస్ జెండాను సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నందిపాటి మనోహర్ ఆవిష్కరించారు. రాష్ట్రంలోని దళితులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేసే సంఘంగా కులవివో వ్యతిరేక పోరాట సంఘం చాంపియన్ సంఘంగా గుర్తింపు పొందిందని వారుపేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం, స్మశానవాటికలకు 1235 జీవో ప్రకారం 101 యూనిట్ల ఉచిత విద్యుత్‌ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బొట్ల సాగర్, బుర్రి గోపయ్య, బోయినపల్లి శ్రీనివాసరావు, యోహాన్, ప్రకాశం, గొర్రెముచ్చు సత్యం, దేవ సహాయం, రూబేన్ పాల్గొన్నారు.

# ప్రయోజనకరం అల్పాహారం!!



**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** పేదపిల్లల ఆకలికి భరోసాగా నిలిచి పోషకవిలువలు కలిగిన ఆహారం తినేందుకు ఆసరాగా వెలుగొందుతుంది సిఎం అల్పాహార పథకం. రాష్ట్రవ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టుగా నియోజకవర్గానికి ఒక పాఠశాలను ఎంపిక చేసి గత శుక్రవారం ప్రారంభించిన ఈ కార్యక్రమం పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుంది. పోషక విలువల లేమిని తీర్చే విధంగా మెనూ ఏర్పరచి ఉదయంపూట ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు అందించడంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. పిల్లలు బడికి తొందరగా వస్తున్నారు. ఇంటివద్ద ఎటువంటి ఇబ్బంది లేకుండా పాఠశాలల్లోనే అల్పాహారం అందించడం వల్ల హాజరు శాతం కూడా పెరుగుతుందని ఉపాధ్యాయులు అంటున్నారు. అశ్వారావుపేట కాంప్లెక్స్ పరిధిలోని బిసి కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని 6వ తేదీన ప్రారంభించారు. అల్పాహార సమయంలో ఆ పాఠశాలను ప్రభాతవార్త పరిశీలించింది. అక్కడి విద్యార్థులనుండి అభిప్రాయాలను సేకరించింది.

***అల్పాహారం రుచిగా ఉంది: ఎస్కె సిమ్రాన్, 2వ తరగతి***



పాఠశాలలో అందిస్తున్న అల్పాహారం ఎంతో రుచిగా ఉందని 2వ తరగతి విద్యార్థిని సిమ్రాన్ చెబుతుంది. ఇంతకు ముందు ఇంటివద్ద పాలుమాత్రమే తాగి వచ్చే దానిని ఇపుడు ఇక్కడ టిఫిన్ కూడా పెడుతున్నారు. మధ్యాహ్నం వరకు ఆకలి వేయడం లేదని తెలిపింది.

***ఎంతో ఉపయోగకరం: ఇ జ్ఞానేష్, 3వ తరగతి***



అల్పాహార పథకం ఎంతో ఉపయోగకరంగా ఉందని 3వ తరగతి విద్యార్థి జ్ఞానేష్ అంటున్నాడు. ఇంతకుముందు ఇంటివద్ద సద్దెన్నం తిని వచ్చేవాడినని ఇపుడు రోజుకోరకమైన టిఫిన్ అందిస్తున్నారని, ప్రార్ధనకంటే ముందు టిఫిన్ తింటున్నానని ఇది చాలా సంతోషంగా ఉందన్నాడు.

***పాఠాలపై దృష్టి నిలుస్తుంది: గొల్ల పావని, 5వ తరగతి***



ఉదయం పూట టిఫిన్ అందించడం మాకెంతో ప్రయోజనంగా ఉందని 5వ తరగతి విద్యార్థినని పావని పేర్కొంది. ఇంతకు ముందు ఇంటివద్ద టీ త్రాగి వచ్చేదానిని. అమ్మా నాన్నలు ఉదయమే పనికి వెళిపోతారు. ఇక్కడ టిఫెన్ తినడం వలన ఆకలి తెలియడం లేదు. పాఠాలపైననే దృష్టి పెట్టగలుగుతున్నాం.

***హాజరు శాతం పెరిగింది: ఆర్ బేబి పద్మ: ప్రధానోపాధ్యాయురాలు, బి సి కాలనీ***



సిఎం అల్పాహార పథకం పేద పిల్లలకు ఒక వరం లాంటిదని ప్రధానోపాధ్యాయురాలు ఆర్ బేబి పద్మ పేర్కొన్నారు. ఉదయం ఆలస్యంగా వచ్చేవారందరూ ప్రార్ధనకంటె ముందుగానే వస్తున్నారని దీంతో హాజరు శాతం పెరిగిందన్నారు. నిర్వాహకులకు సమయానికి బిల్లులు ఇస్తే ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించగలమని పేర్కొన్నారు.




## తహశీల్దార్ కార్యాలయం వద్ద సిపిఎం ధర్నా



**దమ్మపేట, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దళితబంధు పథకం మండలంలోని ప్రతీ ఒక్క దళిత కుటుంబానికి ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలలోన బహిరంగంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, దొడ్డా లక్ష్మీనారాయణ, పిట్టల అర్జున్, మోరంపూడి కేశవరావు, కొలికపోగు శ్రీనివాసరావు, ఎస్కె జాన్ పాషా, రామకృష్ణ, దాసు, అనిల్, ఈశ్వరమ్మ, సత్యవతి, శ్రీదేవి, జ్యోతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు... పివైఎల్ 8వ మహాసభ పోస్టర్ ఆవిష్కరణ



**అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** ఈనెల 12,13 తేదీలలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతి శీల యువజన సంఘం (పివైఎల్) 8వ మహాసభ పోస్టర్లను సోమవారం అశ్వారావుపేటలో ఆవిష్కరించారు. స్థానిక సిపిఐఎంఎల్ ప్రజాపంథా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పోస్టరను ఆవిష్కరించి మహాసభలకు మండలం నుండి అధిక సంఖ్యలో యువత తరలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు వాసం బుచ్చిరాజు, బాడిస లక్ష్మణరావు, కంగాల గోవిందరావు, సోడెం కన్నారావు, తెల్లం సత్యం, బాలు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# పేటలో జనసేన కార్యకర్తల సమావేశం

## క్రియాశీలక సభ్యత్వ కిట్‌ల పంపిణీ

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** మండల కేంద్రం అశ్వారావుపేటలో సోమవారం నియోజకవర్గ స్థాయి జనసేన పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక శ్రీ సత్యసాయి కల్యాణ మండపంలో నిర్వహించారు. నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ జనసేన కార్యకర్తల భద్రత కోసం కల్పించిన క్రియాశీలక సభ్యత్వ కిట్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంధర్భంగా డేగల మాట్లాడుతూ జనసేన పార్టీ ఒక్కరోజు అధికారంలో లేకున్నా కార్యకర్తలకు ఇన్సూరెన్స్ కల్పిస్తుందని అన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో నియోజకవర్గంలో జనసేన పార్టీ అభ్యర్థిని మనం గెలిపించుకోవాలన్నారు. కావున పార్టీ బలోపేతం కోసం ప్రతీ ఒక్కరూ శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మిర్యాల రామకృష్ణ, బండి నరేష్, యార్లగడ్డ శ్రీనివాస్, మెడబోయిన కార్తీక్, యాసంనేని అజయ్, కె రాంబాబు, మండల అధ్యక్షులు వినోద్, ప్రవీణ్, నర్సింహారావు, రహీమ్, కిషోర్, కార్యకర్తలు, వీర మహిళలు, పార్టీ సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు.





## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**దమ్మపేట ఏజెన్సీ, అక్టోబర్ 09, ప్రభాతవార్త:** మండలంలోని ముష్టిబండ, వడ్లగూడెం, అప్పారావుపేట గ్రామాలలో సుమారు 1. 42 లక్షల పనులను అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరం రావు సోమవారం శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ దమ్మపేట మండలంలోని ముష్టిబండ, వడ్లగూడెం, అప్పారావుపేట గ్రామాలలో సుమారు 37 సీసీ రోడ్లలో శంకుస్థాపన చేయడం జరిగిందని, అలాగే వడ్లగూడెంలోని పంచాయతీ కార్యాలయ భవనానికి శంకుస్థాపన చేయడంజ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు రావు జోగేశ్వరరావు, ముష్టిబండ సర్పంచ్ తిరుపతిరావు, జెడ్పిటీసీ పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి ధార మల్లిఖార్జునరావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, దమ్మపేట ఉప సర్పంచ్ ధార యుగేంధర్, పగడాల రాంబాబు, అబ్దుల్ జిన్నా, కూకలకుంట రవి, ప్రసాద్, నరేంద్ర, ముష్టిబండ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థికి ఆర్థిక సహాయం



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతున్న పూర్వ విద్యార్థికి స్థానిక వికెడివి జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు సోమవారం ఆర్థిక సహాయం అందజేశారు. కళాశాలలో చదివిన దమ్మపేటకు చెందిన సకినాల పవన్ కుమార్ గత కొంత కాలంగా లంగ్ క్యాన్సర్‌తో బాధపడుతూ హైదరాబాద్ బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఇంటర్, డిగ్రీ విద్యార్థులతో పాటు అధ్యాపకుల ఆర్థిక సహాయంతో సేకరించిన రూ.28,585లను ఎస్‌కె ఘని, పి నరేంద్ర, కె రవీంద్రలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వి శేషుబాబు, అధ్యాపకులు సుబ్బయ్య, సత్యానంద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే అభివృద్ధి: నాగమణి



**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని రాబోయే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని కావిడగుండ్ల, చెన్నాపురం, కొత్త కావిడగుండ్ల గ్రామాలలో అభయహస్తం 6 కాంగ్రెస్ గ్యారెంటీ కార్డులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. 100 రోజుల్లో అభయహస్తం గ్యారెంటీలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. కావున ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాంబాబు, ఉప్పల రాజశేఖర్, కొప్పుల శ్రీను, షేక్ బాబా, శివాజీ దుర్గయ్య, మడకం నవీన్, రామ్ కుమార్, ఏసు బాబు, కుంజ దుర్గ భవాని తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల వలలో చిక్కిన సర్పంచులు

## ఎన్నికల కోడ్ తో పరేషాన్

*కారేపల్లి,అక్టోబర్ 09 , ప్రభాతవార్త :*

గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అప్పులు తీసుకొచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచుల పరిస్థితి నేడు అగమ్య గోచరంగా మారింది మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందాల ఎన్నికల షెడ్యూలు విడుదల కావడం మా అప్పుల స్థితి ఏమిటని సర్పంచులు ఆందోళన చెందుతున్నారు ప్రభుత్వం ప్రతి నెలా విడుదల చేసే అభివృద్ధి నిదులు గత 8 నెలలుగా సక్రమంగా రాకపోవడంతో నేడు సర్పంచ్లు పడరాని పాట్లు పడుతున్నారు. పనుల నిమిత్తం అప్పులు తీసుకవచ్చి చేసిన వాటికి నిధుల విడుదలలో జాప్యం కావడంతోపాటు తెచ్చిన అప్పులకు వడ్డీలు చెల్లించలేక నానా పాట్లు పడుతున్న వైనం ఒక సినిమాల్లో భోజనం చేస్తూ కోడిని ఎదురుగా వేలాడదీసి లొట్టలేసుకుంటూ తింటున్న భ్రమలో ఉన్నట్లు నేడు సర్పంచ్ అకౌంట్లలో పైసులు ఉన్నట్లు కనిపిస్తున్నా వాటిని డ్రా చేసుకోలేని పరిస్థితికి నిదర్శనం. వివరాల్లోకి వెళ్తే పంచాయతీలలో అభివృద్ధి త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులు సర్పంచ్లపై వత్తిడి చేసిన క్రమంలో తప్పని సరి పరిస్తితులలో సర్పంచ్లు అప్పులు తీసుకవచ్చి పంచాయతీ పనులు నిర్వహించారు. పనులు పూర్తిచేయాలని రేసు గుర్రాల్లా పరిగెత్తించిన అధికారులు ప్రస్తుతం నిమ్మకుండటంతో సర్పంచ్ దుస్తితి కుడితో పడ్డ ఎలుకలా మారిందని చెప్పవచ్చు. గత 18 నెలలుగా గ్రామ పంచాయతీలకు సంబందించి పైకం జమ కాకపోవడంతో పంచాయతీల నిర్వహణ కష్టతరంగా మారింది. మండలంలోని 41 పంచాయితీల్లో అనేక పంచాయతీలలో మల్టీవర్కర్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలుపనులు ఎనిమిది నెలలుగా పంచాయతీలకు రాని నిధులు అకౌంటులో సైపలు మార్యటానికి అవకాశం లేదు. ఆందోళన చెందుతున్న సర్పంచ్లు అందకపోవడంతో తమ విధులు నిర్వహించటం కష్టతరంగా మారింది. దీంతో పంచాయతీల్లో అభివృద్ధి పనులు కుంటువడ్డాయి. పారిశుధ్యం ఇతర పనులకు తీవ్ర ఆటంకంగా మారింది. వివిధ పనుల కోసం అప్పులు తీసుకవచ్చి పనులు పూర్తి చేసిన సర్పంచ్ పరిస్తితి నేడు త్రిశంకు స్వర్గంలా మారింది. సర్పంచ్ల పరిస్తితి బలిపీఠంపై ఉన్నట్లుగా అనిపిస్తుంది. బిల్లులు చెల్లింపులలో సింగరేణి మండలంలో 41 పంచాయతీలలో సుమారు రూ. 80 లక్షలకు పైగా బిలుల్లఉ తిరస్కరణకు గురైనట్లు తెలిసింది. సింగరేణి మండలంలో దాదదాపు అన్ని పంచాయతీలలో అభివృద్ది పనులకు సంబంధించి ఆయా పంచాయతీల సర్పంచ్లు పనులను పూర్తి చేయాలనే అధికారుల వత్తిడితో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసారు. పనులకు సంబంధించి బిల్లుల కోసం 3 నెలల క్రితం ట్రేజరీకి పంపగా అవి తిరస్కరణకు గురైనట్లు సమాచారం. అయితే ఇటీవల గ్రామపంచాయతీ ఖాతాలలో పైకం జమైన పంచాయతీ సిబ్బంది వేతనాలకు ట్రాక్టర్ల ఈ ఎం ఐ కరెంటు బిల్లులకు సరిపోవడం లేదు ఏప్ర ఇకపోతే మండలంలోని వివిధ పంచాయతీలలో సుమారు రూ. 90 లక్షలకు పైగా అప్పులు. తీసుకవచ్చి సంబంధిత సర్పంచ్లు వివిధ పనులను పూర్తిచేసారు. బిల్లుల చెల్లింపులో జాప్యం రావడంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు తడిసి మోపెడు కావటం పలువురు సర్పంచ్లను మానసికంగా కుంగదీస్తున్నయి. దీనికి తోడు ప్రతి పంచాయతీకి ట్రాక్టర్లు, పంచాయతీ సిబ్బంది వేతనాలు, విద్యుత్ చార్జీలు పెనుభారంగా మారాయి. ఈ నెలలోనైనా కనీసం పెండింగ్ నిధులు రాకపోతే సర్పంచ్ల భావిస్తున్న తరుణంలో అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి ఎన్నికల షెడ్యూల్డ్ విడుదల కావడంతో సర్పంచుల మానసిక ఆందోళన కోరుతున్నారు ఇప్పటికైనా అధికారులు పంచాయతీ నిధులు విడుదల చేసేలా తగు చర్చలు తీసుకోవాలని. సర్పంచ్లు కోరుతున్నారు..




## చేప పిల్లల పంపిణీ



*కారేపల్లి,అక్టోబర్ 09, ప్రభాతవార్త :*

మండలంలో సోమవారం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో సొసైటీలకు సంబంధిత సంఘాలకు చాప పిల్లల పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా మత్స్యశాఖ అధికారి ఏడి ఆంజనేయస్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి మండలంలో 48 చెరువులలో తొమ్మిది లక్షల ఇరవయొక్కవేల ఐదు వందల ఇరవై ఐదు చాప పిల్లలను అందజేసినట్లు తెలిపారు. మత్స్యశాఖ సంగం చెరువులలో వాటిని ప్రవేశపెట్టి వాటి సంరక్షణ ఆచార్యులు చేపట్టాలని తెలిపారు. మండలంలో పది మత్స్యకార సంఘాలు ఉన్నాయని కొత్త 7 ప్రతి పాదనలను పంపినట్లు తెలిపారు. ట్రైబల్ కమిటీలు మూడు పనిచేస్తున్నట్లు తెలిపారు. కాగా పంపిణీ చేసిన చాప పిల్లల ప్యాకెట్లను తక్కువ ఉన్నట్లుగా పలువురు తెలిపారు. ఒక్కొక్క ప్యాకెట్లు సుమారు 200 పైగా పిల్లలు తక్కువ ఉన్నట్లు మత్స్యకార సభ్యులు ఆరోపిస్తున్నారు. రెండు నెలల క్రితం చాప పిల్లల పంపిణీ జరగవలసి ఉండగా ఆలస్యంగా మత్స్యశాఖ అధికారులు సరఫరా చేశారని పలువురు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్ సింగరేణి సర్పంచ్ ఆదర లస్రవంతి మండల ఇంచార్జ్ ఎఫ్ ఏ దొంతు సరిత, అసిస్టెంట్ ఎఫ్ఎ రాజేష్, షిషర్ మాన్ లక్ష్మణ్, పాల్గొన్నారు.

## గుడ్డు లెక్క తప్పితే నెల జీతం కోత: సిడిపిఓ

*కారేపల్లి,అక్టోబర్ 09, ప్రభాతవార్త :*

అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు చిన్నారులకు పంపిణీ చేసే గుడ్ల పంపిణీ విషయంలో లెక్క తప్పితే సంబంధిత అంగన్వాడీ టీచర్లపై నెల జీతం కోత విధిస్తామని ఐసిడిఎస్ సిడిపిఓ నారపరాజు దయామని అన్నారు. సోమవారం అంగన్వాడీ టీచర్లు సూపర్వైజర్లతో సమీక్ష సమావేశం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ విషయంలో అధికారుల ఆదేశానుసారం తప్పనిసరిగా విధులు నిర్వహించా ల్సిందేనని తెలిపారు గ్రామాల్లో తల్లుల ఇళ్లకు వెళ్లి గుడ్ల పంపిణీ నిర్వహించాలని లబ్ధిదారులకు సంబంధించి తన వద్ద సమాచారం ఉందని తప్పుడు సమాచారం అందితే శాఖా పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు ఎన్నికల కోడ్ వచ్చిన కారణంగా ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాల్సిన అవసరం లేదని పంచాయతీ కార్యదర్శుల పర్యవేక్షణలోనే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు వాట్సాప్ గ్రూపులో కొందరు మెసేజ్లు పెట్టడం బాగా లేదని జిల్లా అదికారుల ఆదేశానుసారం నేను పని చేస్తున్నానని నా పరిధిలో నిబంధనలు కనుగు



ణంగా విధులు నిర్వహించాలని తెలిపారు మండలంలో సమ్మె కాలంలో అంగన్వాడీ టీచర్లకు పది రోజుల వేతనం బిల్లులు చేయలేదని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలను సమయపాలన కనుగుణంగా నిర్వహించాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రమాదేవి అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మి మంజూరి పత్రాన్ని తిరస్కరించిన సర్పంచ్

*కారేపల్లి,అక్టోబర్ 09, ప్రభాతవార్త :*



ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన గృహలక్ష్మి జాబితాలో మండలం భాగ్యనగర్ తండా గ్రామ సర్పంచ్ ఇస్లావత్ సుజాత బన్సీలాల్ తన పేరుపై మంజూరైన పత్రాన్ని తిరస్కరిస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఎం చంద్రశేఖర్కు గృహలక్ష్మి మంజూరి పత్రాన్ని అందజేశారు. ఇటీవల గృహలక్ష్మి లబ్ధిదారుల అర్హుల జాబితా ఎంపికలు పోరపాటున తన పేరు మీద గృహలక్ష్మి మంజూరైనదని, అది మరోకరికి ఇల్లు లేని అర్హులకు అందజేస్తే లబ్ధిదారులకు న్యాయం జరుగుతుందని అన్నారు. సర్పంచిగా పంచాయతీలో సేవలు అందజేస్తున్నారని ఇల్లు లేని మంజూరు చేయాలని ఎంపీడీవోను కోరారు.

# బిక్షమెత్తిన సర్పంచ్‌లు

*- 18 నెలలుగా పంచాయతీలకు అందని నిధులు-చెత్తబండి నడిపే పరిస్థితి లేదు*

*-అప్పులు తెచ్చి మరీ పంచాయతీల నిర్వహణ-కొణిజర్ల మండలంలో సర్పంచ్‌ల నిరసన*

*కొణిజర్ల,అక్టోబర్09,ప్రభాతవార్త:*

కొణిజర్ల మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్‌లు, బిక్షాటన చేస్తూ ప్రభుత్వంపై వినూత్నంగా తమ నిరసనను తెలియజేశారు. పంచాయతీల నిర్వహణకు సంబంధించి గత 18 నెలలుగా తమకు ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదని ఫలితంగా చివరకు చెత్త బండిని కూడా నడిపించే పరిస్థితి లేకపోవడంతో విధి లేక తాము బిక్షాటన చేస్తూ ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తున్నామని సర్పంచ్‌లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్‌గా ప్రజలకు అనేక హామీలు ఇచ్చిన తాము ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అవసరమైన నిధులు అందడం లేదని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్య మొండి వైఖరికి వ్యతిరేకంగా కొణిజర్ల మండల కేంద్రంలో ఆదివారం నిరసన తెలిపారు. ప్రభుత్వం యొక్క ఉదాశీన వైఖరిపై స్థానిక కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు,



పెద్దమునగాల సర్పంచ్ పరికపల్లి శ్రీనివారావుతో పాటు పలు పంచాయతీల సర్పంచ్‌లు మండల కేంద్రంలో వివిధ దుకాణాలు వెంబడి బిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పెద్దమునగాల సర్పంచ్ కాంగ్రేస్ పార్టీ నాయకులు పరికపల్లి మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం గత 18 నెలలుగా గ్రామపంచాయతీలకు నిధులు విడుదల చేయడం లేదని, తప్పని పరిస్థితుల్లో పంచాయతీల నిర్వహణకు అప్పులు తెచ్చి మరి పంచాయతీల నిర్వహణ కొనసాగిస్తున్నామని అన్నారు.




ముఖ్యమంత్రి కెసిఆర్ పంచాయతీ నిర్వహణకు సకాలంలో నిధులు విడుదల చేయకుండా గాలిలో దీపంలా వదిలేసినట్లు సర్పంచ్‌ల గోడు వినే నాయకులు కరువయ్యారని అన్నారు. ఓ పనులు జరిపించడం కోసం వేరే గత్యంతరం లేక అప్పులు చేస్తున్నామని వారు అన్నారు. కాని కనీసం ట్రాక్టర్‌లో డీజిల్ పోసి చెత్తను తరలించే స్థితి లేదని పారిశుద్ధ్య కార్మికులు, జీతాలు అందక వారి పరిస్థిఇ కూడా దయనీయంగా ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో దూసుకుపోతుందని చెబుతున్నాడని, ఇటు చూస్తే 18 నెలలు గ్రామపంచాయతీల ఖాతాలో ఒక్క రూ పాయి కూడా జమ కాలేదని ఆరోపించారు. ఈకార్యక్రమంలో తుమ్మలపల్లి సర్పంచ్ కమటాల రేణుక, సిద్దిక్ నగర్ సర్పంచ్ జ్యోతి, కాచారం రంగు సత్యనారాయణ, చిన్న గోపతి సర్పంచ్ మహేష్, తీగలబంజర సర్పంచ్ షేక్ అబ్జల్‌బీ, గద్దలగూడెం సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉన్నారు.

## వైరా లో పలువురిని పరామర్శించిన మదన్‌లాల్

*వైరా,అక్టోబర్09,ప్రభాతవార్త:*



వైరా లో సోమవారం వైరా నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బానోతు మదన్‌లాల్ పర్యటించారు. 5వ వార్డులో అనారోగ్యంతో బాధపడుతున్న వజినేపల్లి చక్రవర్తి భార్య వజినేపల్లి శశికళను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. గాంధిచౌక్‌లో రంగా సత్యనా రాయణ భార్య రంగా వాసవి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి విషయం తెలుసుకున్న మదన్‌లాల్ అక్కడికి రంగా వాసవిని పరామర్శిం చారు. ప్రముఖ వ్యాపారవేత్త భూమాత కృష్ణమూర్తి ఇంటికెళ్లి ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు మద్దెల రవి, దిశా కవిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్‌రావు, వర్తక సంఘం అధ్యక్షులు కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, హనుమకొండ రమేష్, దొంతెబోయిన గోపి, మిట్టపల్లి సత్యంబాబు, నూకల వాసు, మరి కంటి శివ, ఏదునూరి శ్రీనివాసరావు, కొణతాలపల్లి సుబ్బారావు, బొగ్గు ల శ్రీనివాసరెడినడ, మూల దుర్గాప్రసాద్, ఆదూరి ప్రేమ్‌కుమార్, వేల్పు ల నారాయణ, మణిదీప్, తోటకూర వీరబాబు, ఏలూరి నర్సింహారావు, అనుమోలు సైదులు, చెర్రీ, శివ, వజినేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యం

*కురవి, అక్టోబర్09, ప్రభాతవార్త* డోర్నకల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమని సొసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు.

# కెసిఆర్‌ను మించిన సంక్షేమం అందించిన నేత లేరు: ఎమ్మెల్యే సండ్ర

**పెనుబల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మించిన సంక్షేమం అందించిన నేత లేరని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య అన్నారు. మండల కేంద్రమైన పెనుబల్లిలో ప్రజాపరిషత్ కార్యాలయంలో పెనుబల్లి మండల గృహలక్ష్మి లబ్దిదారులు 660 మందికి సోమవారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గృహలక్ష్మి మంజూరు పత్రాలు, కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర మాట్లాడుతూ 660 మందికి గృహలక్ష్మి పథకం క్రింద నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. సత్తుపల్లి నియోజకవర్గంలో వెయ్యి కోట్ల రూపాయలతో అనేక సంక్షేమ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. దివంగత నందమూరి తారక రామారావు తరువాత అంత ప్రజాధారణ కలిగిన గొప్ప నాయకుడు మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఎన్టీ రామారావు నిరుపేదలకు సంబంధించిన పేదలకు ఇల్లు గాని, రెండు



రూపాయలకే కిలో బియ్యం, సంక్షేమ కార్యక్రమాలు తీసుకుని వస్తే వీళ్ళని మించి గొప్ప ప్రజాధారణతో ఈ రోజు కళ్యాణలక్ష్మి, ఆసరా పింఛన్ రూ. 2 వేలు, దివ్యాంగులకు రూ. 4 వేలు పింఛన్, రైతుకు రైతుబంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్టు, అమ్మ ఒడి తదితర ఎన్నో పథకాలు మన సత్తుపల్లి నియోజకవర్గంలో అమలు చేయటం జరిగిందన్నారు. మరి మిగతావి కళ్యాణలక్ష్మి పథకం ఏమైనా మిగిలిన ఉన్నా మీరు ఇవ్వకపోయినా అధికారుల తరఫున ఇవ్వడం జరుగుతుందన్నారు. అంతే కాని ఎవ్వరూ మాకు రాదని, ఆందోళన చేయాల్సిన పని లేదని, మీలో ఒకడిగా కుటుంబ సభ్యులుగా ఉండి అభివృద్ధి సంక్షేమం అందించడం కేసీఆర్ నాయకత్వంలో వారి సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గంలో అన్ని రంగాలలో అభివృద్ధి చేశామన్నారు. గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులు కల్పించామని, కాబట్టి మీరెవరూ కూడా ఆందోళన చెందకుండా కేసీఆర్‌ను బలపరచి, ఆశీర్వదించాలని, కేసీఆర్ నాయకత్వంలో మూడోసారి ముఖ్యమంత్రిగా తెలంగాణలో గులాబి జెండా ఎగురవేసి, మూడు సార్లు నన్ను గెలిపించిన సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాలుగోసారి ఎమ్మెల్యే గెలుపు కోసం కృషి చేస్తారని, నన్ను ఆశీర్వదిస్తారని మనసారా కోరుకుంటున్నానన్నారు. ఈ పంపిణి కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కనగాల వెంకటరావు, ప్రధాన కార్యదర్శి భూక్యా ప్రసాద్, జట్పీటిసి చెక్కిలాల మోహన్‌రావు, ఎంపిపి లక్కినేని అలేఖ్య వినీల్, పెనుబల్లి గ్రామ సర్పంచ్ తావు నాయక్, మండల మైనార్టి సెల్ అధ్యక్షులు షేక్ గౌస్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మందడపు అశోక్‌కుమార్, అధికారులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో 'కొండూరు' పాదయాత్రకు ఆదరణ

### -మార్పు కోరుకుంటున్న ప్రజలు -సాగర్ ఆయకుట్టు రైతాంగాన్ని ఆదుకోండి -పాద యాత్రలో కొండూరు

**సత్తుపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచార కో కన్వీనర్, ఖమ్మంజిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అనుచరుడు, సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ చేపట్టిన కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప ప్రజా పాదయాత్ర ఐదవరోజు సోమవారం పెనుబల్లి పట్టణం నుండి ప్రారంభమైంది. ఈ పాదయాత్ర పెనుబల్లి నుండి రామచంద్రాపురం మధ్యలో, లంకా సాగర్ క్రాస్ రోడ్డు, మండాలపాడుమీదుగా లంకపల్లి మరియు వేంసూరు మండలం పల్లెవాడ గ్రామం మీదుగా చౌడవరం గ్రామం వరకు చేరుకుంది. పై గ్రామాలలో కొండూరు సుధాకర్ 5వ రోజు పాదయాత్రకు ఆయా గ్రామాల ప్రజలు మరియు మహిళలు కోలాట నృత్య ప్రదర్శనలు, డప్పు వాయిధ్యాలతో సుధాకర్‌కు ఘన స్వాగతం పలికారు. లంకపల్లి గ్రామంలో మాజీ డిసిసిబి చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టో కమిటీ సభ్యులు మువ్వా విజయ్ బాబు మాతృమూర్తి, లంకపల్లి సర్పంచ్ మువ్వా సరోజినీ దేవి స్వగృహానికి వెళ్లి ఆమె ఆశీస్సులు తీసుకున్నారు.అనంతర ఆమె సుధాకర్ పాద యాత్రలో ఆమె పాల్గొన్నారు. పాద యాత్రలో రామచంద్రాపురం గ్రామంలో





రైతులు వేసిన వరి పంట పొలాలకు సాగు నీరు లేక ఎండి పోతున్నాయని, రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. రైతుల కోరిక మేరకు అట్టి పొలాలను సుధాకర్ పరిశీలించి ఎండిపోయే పొలాలకు సాగునీరు ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, లేని పక్షంలో రైతులు పక్షాన ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. పై గ్రామాలలో జరిగిన పాత్ర సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి కొండూరు మాట్లాడూతు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన పేద ప్రలజకు ఏ విధమైన ఉపయోగం లేకుండా పోయిందని, రానున్న కాలంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమని కొండూరు ధీమా వ్యక్తం చేశారు. ఈ పథకాల పేరుతో వారి కుటుంభీకులకు ధనాన్ని దోచి పెడుతున్నారే తప్ప పేద ప్రజలను పట్టించుకోవడం లేదని అన్నారు. 9 ఏళ్లపాలనలో రాష్ట్రంలో ఎక్కడా ఒక్క ప్రాజెక్టు కట్టించిన పాపాన పోలేదని, కాంగ్రెస్ పాలనలో కట్టించిన ప్రాజెక్టులే కొనసాగుతున్నాయని ఆయన అన్నారు. ఈ పాద యాత్రలో ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ తోట సుజలారాణి గణేష్, గౌరి గూడెం సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, కాంగ్రెస్ నాయకులు మలిరెడ్డి పూర్ణ చంద్రారెడ్డి, మందపాటి రవీధర్ రెడ్డి, పిల్లి నవ జీవన్, ఆచంట శ్రీనివాసరావు, కొత్తూరు కోటేశ్వరారవు,మానస నాని, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడక్‌కు ..... పథకాలకు సంబంధం లేదు

**సత్తుపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

ప్రజల కోసం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఎన్నికల కోడ్‌తో సంబంధం లేకుండా కొనసాగుతాయని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. భారత ఎన్నికల కమిషన్ సోమవారం ఎన్నికల షెడ్యూల్డ్ ప్రకటించినప్పటికీ ప్రస్తుతం కొనసాగుతన్న సంక్షేమ పథకాలకు ఎనిక్నల కోడ్‌కు ఏ విధమైన సంబంధం ఉండ దని ప్రజలు ఏ విధమైన అనుమానాలకు తావులేకుండా పథకాలను పొంద వచ్చని అన్నారు. సోమవారం సత్తుపల్లి, వేంసూరు, పెనుబల్లి మండలాల్లో దాదాపు 1200 మంది గృహలక్ష్మీ లబ్ది దారులకు సర్టిపికెట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సహాయ, సహకారాలతో ఈ నాలుగున్నరేళ్లలో మీ మధ్యనే సామాన్య వ్యక్తిగా ఉంటూ రూ



1000 కోట్ల నిధులో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని ఆయన అన్నారు. రానున్న ఎన్నికలలో ప్రజలకోసం పనిచేసే వ్యక్తిగా నన్ను గుర్తించి నాల్గవ సారి ఎమ్మెల్యేగా గెలిపించి గ్రామాలలో మిగిలిపోయిన ఒకటి అర పనులు కూడా చేసే బాధ్యత నాది అని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ చైర్మన్ వనమా వాసు, ఎంపిపీలు దొడ్డా హైమావతి శంకర్రావు, పగుట్ల వెంకటేశ్వరరావు, లక్కినేని అలేఖ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని వపణ్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్ చాంద్ పాషా, ఎంపిడివోలు జయరామ్, రమేష్, బిఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు యాగంటి శ్రీను, పాల వెంకట రెడ్డి, ఆ పార్టీ నాయకులు ఎస్. హరికృష్ణారెడ్డి, జెడ్పీటిసి కూసంపూడి రామారావు, ఎంపీటీసీలు పాలకుర్తి సునిత రాజు, సొసైటీ అద్యక్షులు చిలుకుర్తి కృష్ణమూర్తి, తుమ్మూరు శ్రీరామ్ ప్రసాద్; ఎం. వెంకటరెడ్డి, మండల సర్పంంచ్‌ల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షుడు యాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి వార్త

## ఎన్నికల కోడ్‌తో తొలగించిన ఫ్లెక్సీలు



**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫ్లెక్సీలు సోమవారం ఆర్డిఓ అశోక్ చక్రవర్తి ఆదేశాలతో తహశీల్దార్ బాబ్జి ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయితీ సిబ్బంది తొలగించారు. కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామపంచాయితీల పరిధిలో ఉన్న రహదారుల వెంబడి గ్రామపంచాయితీల వెంబడి, ప్రధాన రహదారుల వెంబడి కూడలి ప్రాంతాలలో ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ నాయకుల ఫొటోలు, ఫ్లెక్సీలను పూర్తి స్థాయిలో గ్రామ పంచాయితీ సిబ్బంది ఆధ్వర్యంలో తొలగించారు. కోడ్ అమల్లో ఉన్నందున ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

## రాగమయికి ఎర్రబంజర్‌లో ఘన స్వాగతం



**కల్లూరు, అక్టోబర్ 09, ప్రభాతవార్త**

సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డాక్టర్ మట్టా దయానంద్ రాగమయికి సోమవారం కల్లూరు మండలం ఎర్ర బంజర గ్రామంలో ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది. ఈ సందర్భంగా రాగమయి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ప్రచారం చేపట్టారు. గ్రామంలో ప్రతి ఒక్కరిని అప్యాయతతో పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పోట్రు సత్యం, దారా రంగా ( కాంగ్రెస్ రంగా), కెవిఆర్, షేక్ ఉస్మాన్, తురాబలి, ప్రభాకర్, చౌదరి, ఇస్మాయిల్, షేక్ బాజి, నోటి కృష్ణారెడ్డి, ఎనుముల రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధుల ధర్నాకు డాక్టర్ మద్దతు



**సత్తుపల్లి, అక్టోబర్ 09, ప్రభాతవార్త:**

పట్టణంలోని బండి శోభనాచలం బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు కళాశాలలో వసతి సౌకర్యాలు,, తదితర సమస్యలపై నియోజకవర్గం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సంధీప్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ధర్నా చేపట్టారు. ఈ ధర్నాకు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు డా. మట్టా రాఘమయి దయానంద్ కాంగ్రెస్‌పార్టీ తరుపున ఎన్ఎస్‌యుఐకి మద్దతు తెలిపారు. బండి శోభనాచలం కళాశాలను సందర్శించారు. శిథిలావస్థలో ఉన్న కళాశాల భవనానికి మరమ్మతులు, విద్యార్ధులు, కనీస వసతి సౌకర్యాలు, కళాశాలలో ల్యాబ్‌లు ఏర్పాటుపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు దోమ దీపక్, పెనుబల్లి మండలం ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు మోరంపూడి తనీష్, ప్రశాంత్ రెడ్డి, కార్తీక్, రాజీన్, నవనీత్, విద్యార్ధులు పాల్గొన్నారు.

# పాలేరులో కందాళ గెలుపు నల్లేరు మీద నడక: దీపిక

**తిరుమలాయపాలెం, ప్రభాతవార్త :** రాష్ట్రంలో నవంబర్ 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ పూర్తి మెజార్టీతో గెలిచి ప్రభుత్వం ఏర్పాటుతో పాటు పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్‌రెడ్డి గెలుపు నల్లేరు మీద నడకని కందాళ దీపిక సోమవారం పేర్కొన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందిస్తూ పాలేరు నియోజకవర్గంలో కందాళ ఉపేందర్‌రెడ్డి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆపదలో ఉన్న వారికి తన



సొంత నిదులతో ఆర్థిక సాయం అందిస్తూ నిరుపేద విద్యార్థులకు వాళ్ళ ఉన్నత విద్యకు ఆర్థిక సాయం అందిస్తూ ఎంతో మంది నిరుద్యోగులకు కోచింగ్‌ల ద్వారా ఉపాధి కల్పించి ఎన్నో ప్రభుత్వ రంగ సంస్థల్లో ప్రభుత్వ కొలువులు చేపట్టిన ఘనత ఆయనకు ఉందని ఆమె అన్నారు. వచ్చే ఎన్నికలలో అఖండ ఉపేందర్‌రెడ్డిని అఖండ విజయంతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అద్యక్షులు భాషబోయిన వీరన్న, డీసీసీబీ డైరెక్టర్ చావా వేణు గోపాలకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు మెట్ట కృష్ణారావు, చిర్ర కృష్ణకుమారి, దాసరి నాగయ్య, గుంటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# జోగ్గూడెంలో నూతన పంచాయతీ భవనం ప్రారంభం

**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం జోగ్గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సరైన క్రమంలో గ్రామ పాలనను అందించేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం నూతన పంచాయితీ భవనాలను నిర్మించడం జరిగిందని అన్నారు. అభివృద్ధి సంక్షేమ రంగంలో కామేపల్లి మండలం ను అగ్రగామిగా నిలిపానని అన్నారు.

మళ్ళీ ఎన్నికల్లో ప్రజలు ఆశీర్వదిస్తే మరింతగా అభివృద్ధి చేస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జర్పుల భగవాన్, పంచాయితీ కార్యదర్శి దారావత్ రమేష్‌లను తమ తమ సీట్లలో కూర్చొబెట్టి శాలువా కప్పి ఎమ్మెల్యే హరిప్రియ సత్కరించి వారి కృషి,





పట్టుదలను ప్రశంసించారు. ఎమ్మెల్యే హరిప్రియను, ఎంపిపి బానోత్ సునీతను సర్పంచ్ భగవాన్, పంచాయితీ కార్యదర్శి రమేష్, పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, మహిళలు శాలువా కప్పి సత్కరించి ఎమ్మెల్యే హాయాంలో జరిగిన అభివృద్ధి చారిత్రాత్మక మన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, సర్పంచ్ జర్పుల భగవాన్, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, పీఆర్ ఏఈ పి.వాసు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భట్టు శంకర్‌నాయక్, వడియాల కృష్ణారెడ్డి, బానోత్ రాందాస్‌నాయక్, ఊటుకూరు సర్పంచ్ కోడెం సులోచన, గోవింద్రాల ఎంపీటీసీ సునీత, కన్నమాల రాంబాబు, మేదర శ్రీనివాస్, గుడివాడ శ్రీనివాసరావు, గండమాల చందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపనలు

**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ సోమవారం ముమ్మరంగా శంఖుస్థాపనలు చేశారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాక ముందే ఉదయం 11.30గంటల లోపే అట్టి పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... అభివృద్దే ధ్యేయంగా పనిచేసిన ముఖ్యమంత్రి కేసీఆర్‌కే మళ్ళీ పట్టం కట్టాలని ప్రజలను కోరారు. ఇప్పటికే కామేపల్లి మండలంతోపాటు ఇల్లందు నియోజకవర్గంలో రూ.కోట్లతో రహదారి నిర్మాణ పనులను చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ సునీత, ఎంపీడీవో కుడుముల విజయభాస్కర్‌రెడ్డి,





ఎంపీవో జీవీఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, సర్పంచ్ జరుపల భగవాన్, ఎంపీటీసీ ఏపూరి హేమమాలిని, పిఆర్ ఏఈ పి.వాసు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కొత్త లింగాల కోట మైసమ్మ ఆలయ కమిటీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ భట్టు శంకర్‌నాయక్, వడియాల కృష్ణారెడ్డి, బానోత్ రాందాస్ నాయక్, ఊటుకూరు సర్పంచ్ కోడెం సులోచన, గోవింద్రాల ఎంపీటీసీ సునీత, కన్నమాల రాంబాబు, మేదర శ్రీనివాస్, గుడివాడ శ్రీనివాసరావు, గండమాల చందర్‌రావు, రాయల చిన్న వెంకటేశ్వర్లు, నాగండ్ల లక్ష్మణ్‌చౌదరి, కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి...

## జిల్లా కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్

**కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** తమ న్యాయపరమైన సమస్యలను పరిష్కరించాలని గత 14రోజులుగా కామేపల్లిలో మధ్యాహ్న భోజన వర్కర్లు చేస్తున్న సమ్మె శిబిరంను పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రధాన అనుచరుడు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ సోమవారం సందర్శించి సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ.... ఎండనక, వాననక చదువుకునే విద్యార్థుల ఆకలి సమస్యను



తీరుస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్ల సమస్యలు పరిష్కరించాల్సిన కనీస బాధ్యత ప్రభుత్వానిదేనని, వెంటనే వారి సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కనీస వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పెండింగ్ బిల్లును సైతం అందించాలని, యూనిఫాం 2జతలు ఇవ్వాలని, కొడిగుడ్డు మంజూరుకు అదనపు బడ్జెట్ ఇవ్వాలని, ప్రమాద భీమా, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు అందించాలని, అవసరమైన గ్యాస్ అందించాలనే డిమాండ్లను పరిష్కరించాలని మల్లిబాబు యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో బండి నర్సింహారావు, అజ్మీర పాపియా నాయక్, సీపీఎం పార్టీ జిల్లా నేత దుగ్గి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కందాళ సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



**నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి సమక్షంలో సోమవారం కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నేలకొండపల్లి మండలం లోని వివిద రాజకీయ పార్టీలకు చెందిన 11 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి గులాబీ కండువాలను కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. బిఆర్ఎస్‌లో చేరిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీకి చెందిన జిల్లా కాంగ్రెస్ మైనారీటీ సెల్ నాయకుడు షేక్.హుస్సేన్, కాంగ్రేస్ నాయకులు కందుల కోటేశ్వరరావు, స్థానిక గ్రామ పంచాయతీ వార్డు మెంబర్‌లు మెట్టెల నరేష్, హైమావతి శ్రీనివాస్, జైగౌడ్ ఉద్యమ సంఘం పాలేరు నియోజకవర్గం కన్వీనర్ కాసాని సతీష్ తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై తాము బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు వారు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, స్థానిక పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, నేలకొండపల్లి గ్రామ సర్పంచ్ రాయపూడి నవీన్, అమ్మగూడెం సర్పంచ్ గండు సతీష్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జశ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నల్లాని మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



# 84మంది లబ్దిదారులకు ఇళ్ళపట్టాలు పంపిణీ

**నేలకొండపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** నేలకొండపల్లి గ్రామం లోని రైతువేదిక నందు సోమవారం మూటాపురం, సదాశివపురం గ్రామాలకు చెందిన 84మంది లబ్దిదారులకు ఇళ్ళపట్టాలను పంపిణీ చేసారు. అందులో మూటాపురంకు చెందిన 60మంది, సదాశివపురం గ్రామంకు చెందిన 24మంది ఇళ్ళపట్టాలను లబ్దిగా పొందారు. అలాగే, మూటాపురం, సదాశివపురం గ్రామాలకు చెందిన 56మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జ రమ్య, ఎంపిడివో కే.జమలారెడ్డి, మండల తహసీల్దార్ శ్వేత, వివిద గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి మెంబర్‌లు, వివిద గ్రామాల లబ్దిదారులు పాల్గొన్నారు.

# కామేపల్లి ఎంపీవో జివిఎస్ బదిలీ



**కామేపల్లి, అక్టోబర్ 9 ప్రభాతవార్త:** కామేపల్లి మండల పంచాయతీ అధికారి గొడుగు వెంకట సత్యనారాయణ ను ఏన్కూరుకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ సోమవారం ఉత్తర్వులు చేశారు. అసెంబ్లీ ఎన్నికల కోడ్ అమలులో భాగంగా బదిలీ చేయడం జరిగింది. జివిఎస్ గత నాలుగేళ్లుగా మండలంలో బాధ్యతాయుతంగా సమర్థవంతంగా విధులు నిర్వహించారు. పంచాయితీల సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి, మౌలిక సదుపాయాల మెరుగుదలకు ఎనలేని విధంగా కృషి చేసి తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును పొందారు. వృత్తికే వన్నె తెచ్చి ఆదర్శంగా నిలిచారు. జివిఎస్

# భద్రాచలంలో పర్యటించిన మంత్రి పువ్వాడ








**-పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం**

భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలం పట్టణంలో రూ.15.10 కోట్లతో పలు అభివృద్ధి పనులకు సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. భద్రాచలం, చర్ల, వెంకటాపురం, దుమ్ముగూడెం, వాజేడు మండలాల్లో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు గాను భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు ఆయా పనులకు మంత్రి పువ్వాడ శంకుస్థాపన చేశారు. భద్రాచలం పట్టణంలో రూ.2.60కోట్లతో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.50లక్షలతో నిర్మించనున్న సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1.10 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు, సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సుభాష్ నగర్ కాలనీ వద్ద రూ.38 కోట్లతో నిర్మించనున్న మిగులు కరకట్ట నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. భద్రాచలం ఏరియా హాస్పిటల్ నందు రూ.21.50లక్షలతో నిర్మించిన కిచెన్ కాంప్లెక్స్, సీసీ రోడ్స్ తదితర అభివృద్ధి పనులను ప్రారంభించారు. దుమ్ముగూడెం మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు, సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. చర్ల మండలం చర్ల గ్రామపంచాయతీ నందు రూ.50లక్షలతో సమగ్ర కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.1.50కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు, సీసీ డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెకంటాపురం మండల కేంద్రంలో రూ.1కోటితో నిర్మించనున్న సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గ్రామం నందు రూ.73. 50లక్షలతో నిర్మించనున్న సమీకృత కూర గాయల మార్కెట్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. గొల్లగూడెం గ్రామంలో రూ.71. 50లక్షలతో నిర్మించనున్న రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మరికెల గ్రామ ంలో రూ.38.50 లక్షలతో నిర్మించనున్న రహ దారి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో రూ.1.66 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారులు, చెరు వుల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాజేడు మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 1.50 కోట్లతో నిర్మించనున్న సీసీ రహదారుల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్య క్రమం లో భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల, జడ్పీ సీఈఓ విద్యాలత, ఎస్పీ వినీత్, డీసీహెచ్ఎస్ రవిబాబు, పంచా యతీ రాజ్ డిఈ మంగ్య, ఇరిగేషన్ శాఖ అధికా రి వెంకటేశ్వర రెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



## భద్రాద్రి రామయ్య సేవలో మంత్రి పువ్వాడ, జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని సోమవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, భద్రాద్రికొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థాన ప్రాశస్త్యాన్ని వివరించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో దేవస్థాన అధికారులు శాలువాలతో సత్కరించారు. వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్ధప్రసాద వితరణ గావించారు. వీరి వెంట భద్రాద్రికొత్తగూడెం జిల్లా ఎస్పీ డా.వినీత్, భద్రాచలం ఏఎస్పీ పారితోష్ పంకజ్, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు, స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే మారుమూల గ్రామాల అభివృద్ధి సాధ్యం

**-పూసుగుప్ప, వెంకటచెరువు,కందిపాడు గ్రామస్తుల చేరిక**

**-ఎమ్మెల్యే పొదెం వీరయ్య**

చర్ల, ప్రభాతవార్త :



టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మారుమూల గ్రామాలు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని, మారుమూల గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకు ఓటు వేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే పొదెం వీరయ్య అన్నారు. సోమవారం చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలైన ఉంజుపల్లి, వద్దిపేట, పూసుగుప్ప, వెంకటచెరువు, కందిపాడు గ్రామాల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పూసుగుప్ప పంచాయతీ పరిధిలోని 100 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వెంకటచెరువు, కందిపాడు గ్రామస్తులు సైతం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా సహాయసహకారాలు అందిస్తుందని అన్నారు. పార్టీలో జాయిన్ అయిన వారందరికి కండువా కప్పి ఆహ్వానించారు. ఎన్నికల సమయంలో పలు పార్టీలు అది చేస్తాం .. ఇది చేస్తాం అని ఓట్లు వేయించుకోవడానికి వస్తారని, అటువంటి వారికి తమ ఓటు ద్వారా బుద్ధిచెప్పాలన్నారు. 23 గ్రామాల ప్రజలు గత 10 ఏండ్లుగా వద్దిపేట చెక్‌డ్యాం కోసం పోరాటాలు చేస్తున్నారని ఆయన ప్రభుత్వం పెడచెవిన పట్టిందన్నారు. కానీ ఎమ్మెల్యేగా పలు మార్లు అసెంబ్లీలో ప్రస్తావన తీసుకువచ్చినప్పటికి సమస్య పరిష్కారానికి ఏ మాత్రం చొరవ చూపలేదని అన్నారు. పూసుగుప్ప, చర్ల పంచాయతీ పరిధిలోని అనే గ్రామాలలో తన నిధుల ద్వారా సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తాలిపేరు వాగుపై యాజీ మంత్రి జలగం ప్రసాదరావు కృషితో ఈ ప్రాంత రైతుల పంట పొలాలకు ఉచితంగా కరెంటు తమ మోటార్‌లు సైతం అందించడం మీ అందరికి తెలిసిన విషయమేనని అన్నారు. వచ్చే ఎన్నికల్లో నాకు ఓటు వేసి అభభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ఆయన వెంట పీసీసీ మెంబర్ నల్లపు దుర్గాప్రసాద్, దేవభక్తుని రామకృష్ణ, రవికాంత్, తాటి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆవుల విజయ్‌భాస్కర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమలర్రి మురళీకృష్ణ, జడ్పీటీసీ ఇర్ప శాంత, ఎంపీటీసీ మడకం పద్మ, భద్రాచలం యువజన కాంగ్రెస్ డివిజన్ సెక్రటరి శీమకుర్తి సాయిచరణ్, సీనియర్ నాయకులు శీమకుర్తి భద్రం, అలవాల బాలు, కరెం లోహిత్, చర్ల ఉపసర్పంచ్ సిరిపురపు శివ, యూత్ నాయకులు బొరా పెద్దిరెడ్డి, పురుషోత్తం, రమేష్, తదితరులు ఉన్నారు.



## నేత్రానందపర్వంగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.



## జిల్లా మంత్రి హడావుడి శంకుస్థాపనలు

**-అవ్వని పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మరోమారు మోసం చేస్తున్నారు**

**-బీఆర్ఎస్ ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు తప్ప, అభివృద్ధి పనులు శూన్యం**

**-భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య**



భద్రాచలం ప్రభాతవార్త:

భద్రాచలంలో సోమవారం జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఒకటి, రెండు గంటల్లో ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసే భద్రాచలం ప్రజలను మోసం చేసే ఎత్తుగడలో భాగంగా మంత్రి శంకుస్థాపనలకు వచ్చారని, కేవలం శిలాఫలకాలు పెట్టి శంకుస్థాపనలు చేస్తే పనులు పూర్తవుతాయా, పనులు ప్రారంభానికి కావాల్సి న నిధుల కేటాయింపు జరగలేదని, పనులు చేయడానికి టెండర్లకు పిలవకుండా పనులు ఎలా జరుగుతాయని భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఒక ప్రకటనలో అనుమానం వ్యక్తం చేశారు. రూ.100 కోట్లు, రూ.1000 కోట్లు అని చెప్పి భద్రాచలం ప్రజలను సీఎం కేసీఆర్ మోసం చేస్తే, అవ్వని పనులకు శంకుస్థాపనలు చేయటానికి మంత్రులు బయలుదేరారని ఎద్దేవా చేశారు. ఖమ్మంలో మున్నేరు వాగు పొంగి అక్కడి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటే జిల్లా మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ హుటాహుటిన ప్రభుత్వంతో చర్చలు జరిగిపి రూ.690కోట్లు మున్నేరు సైడ్ వాల్ నిర్మాణం కోసం శాంక్షన్ చయించుకున్నారని, భద్రాచలం నియోజకవర్గ ప్రజలు ప్రతి ఏడు గోదావరి వరదలతో వారి జీవితాలు చిన్న భిన్నం అవుతున్నా ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వా కళ్ళకు ఎందుకు కనిపించడం లేదని విమర్శించారు. మున్నేరు వరద బాధితులకు ఒక న్యాయం, భద్రాచలం గోదావరి వరద బాధితులకు ఒక న్యాయమా మంత్రి సమాఆధానం చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం ప్రజలను మొన్నటి వరకు నిపుణుల కమిటీ పేరు చెప్పి మోసం చేశారని, ఇప్పుడు ఎన్నికల కోడ్ సమీపిస్తున్న వేళ శిలాఫలకాలు శంకుస్థాపనలు చేసి భద్రాచల ప్రాంతానికి ఏదో చేసేసినట్టుగా ప్రజలను ఓట్లు అడగటానికి సిద్ధమయ్యారని అన్నారు. భద్రాచలం పజలు జ్ఞానవంతులు, విజ్ఞులు మీ మోసపూరిత నాటకాలతో, మాయ మాటలతో ఇక్కడ ప్రజలను ఇంక మీరు మభ్య పెట్టలేరని అన్నారు.